చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

గురువారం
హైదరాబాద్
20.03.2025

సంపుటి : 15 సంచిక: 191
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV



ఛెత్రీ రీఎంట్రీ అదుర్స్

భారత ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రీ రీఎంట్రీ అదిరిపోయింది. రిటైర్మెంట్ నుంచి బయటికి వచ్చిన ఛెత్రీ బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే సత్తాచాటాడు. బుధవారం జరిగిన స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత్ 3-0తో మాల్దీవులుపై అద్భుత విజయం సాధించింది. దీంతో గత 12 మ్యాచ్‌ల్లో ఓటములకు తెరపడింది. టీమ్‌ఇండియా తరఫున రాహుల్ బెకె(35ని), లిస్టన్ కొలాకో(66ని), సునీల్ ఛెత్రీ(76ని) ఒక్కో గోల్ చేశారు. మ్యాచ్‌లో మూడింటికి మూడు హెడర్ గోల్స్ కావడం విశేషం.

అంకెల గారడీ

- రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం
- మద్యం వినియోగాన్ని పెంచి ఆదాయం పెంచుకోవడంపై దృష్టి?
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపాటు మండిపాటు

చట్టం , హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర బడ్జెట్.. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అంటూ మండిపడ్డారు. అంచనాలు భారీగా ఉన్నా, కేటాయింపుల అమల్లో మాత్రం 'సారీ' అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. 'అట్టహాసంగా ప్రకటించిన గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన. అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసింది. పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అఖాతంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపైనుంచి పొయ్యిలోకి పడేసినట్లు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినపుడు.. తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. మరి 15 నెలలపాటు పాలించిన తర్వాత కూడా 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. 202425 బడ్జెట్ లో జీఎస్టీ ఆదాయాన్ని రూ.58,594 కోట్లుగా చూపించారు. కానీ సవరించిన అంచనాల్లో.. రూ.5వేల కోట్లు తగ్గించి.. రూ.53,665 కోట్లుగా వెల్లడించారు. అంటే దాదాపు 8.5 శాతం శాతం జీఎస్టీ వసూళ్లు తగ్గాయి. దీనికి కారణాలు రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. 202526 సంవత్సరానికి గానూ రూ.59,704 కోట్ల జీఎస్టీ వసూళ్లు ఉంటాయని బడ్జెట్లో పేర్కొన్నారు. ఇందులో లెక్కలు పెంచి ఎంత రాశారో అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అంచనాలను మించి అత్యుత్సాహంతో లెక్కలను ప్రకటించింది. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని పెంచి దాని ద్వారా ఆదాయం పెంచుకోవడంపైనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టడం దురదృష్టకరం.

రుణమాఫీ కూడా పూర్తిగా..

202425లో ఎక్సైజ్ టాక్స్ ద్వారా రూ.25,617 కోట్ల అంచనాలు ప్రకటించిన సర్కారుకు.. ఈసారి బడ్జెట్‌లో.. రూ.27,623 కోట్ల ఆదాయాన్ని ఎక్సైజ్ ద్వారా రావొచ్చని అంచనా వేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను మద్యానికి బానిసలు చేసి ప్రజల ఆర్థిక వనరులను కొల్లగొట్టాలనేది కాంగ్రెస్ సర్కారు ఆలోచన స్పష్టంగా కనబడుతోంది. ఇలా ప్రతిచోటా అంచనాలను పెంచి రాష్ట్ర ఆదాయాన్ని దాదాపు 12 శాతం ఎక్కువగా చూపిస్తున్నారు. రైతులను, యువతను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను ఇలా ప్రతి వర్గాన్ని అత్యంత దారుణంగా మోసం చేస్తూనే ఉన్నారు. నిరుద్యోగ భృతి గురించి మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా పేరుకైనా లేదు. గత బడ్జెట్‌లో 60వేల కోట్ల అప్పులు తీసుకుంటామని చెప్పి.. లక్షన్నర కోట్ల అప్పులు తీసుకున్నారు. (స్పెషల్ పర్పస్ వెహికల్స్ పేరుతో తీసుకున్న రుణాలు కలుపుకుని) ఇప్పుడు 74 వేల కోట్లు అని చెప్పారు. అంటే ఇది 2.25 లక్షల కోట్లు దాటిపోతుంది. అప్పుల విషయంలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తీరును తలదన్నేలా.. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. వ్యవసాయానికి 72,659 కోట్లు అని గత బడ్జెట్లో చెప్పారు. అందులోనే రైతు రుణమాఫీ యాడ్ చేశారు. కనీసం ఆ రుణమాఫీ కూడా పూర్తిగా అమలు చేయలేదు. ఈసారి రుణమాఫీ ఊసు లేకుండానే.. వ్యవసాయ రంగానికి రూ.24,439 కోట్లు కేటాయించారు. ఏ ఆకాంక్షలతోనైతే రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారో.. వారి ఆకాంక్షలను తుంగలో తొక్కారు. కౌలు రైతులు, రైతు కూలీల సంగతి మరీ దారుణం. కౌలురైతులకు ఎకరానికి రూ.15వేలు, రైతు కూలీలకు ఎకరానికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ తెలంగాణలో ఇంతవరకు ఏ ఒక్క రైతు కూలీకి, ఏ ఒక్క కౌలు రైతుకు.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. చెప్పింది చేయకుండా.. చేయనిది చేసినట్లు చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు

రూ.3,04,965 కోట్లతో బడ్జెట్

- 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- ఆరు గ్యారంటీలకు రూ. 56 వేల కోట్లు కేటాయింపు
- ఎస్సీ సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట
- గతంలో వైద్య రంగానికి రూ.11 వేల కోట్లు కేటాయించగా.. ఇప్పుడు రూ.12 వేల కోట్లు మాత్రమే
- వ్యవసాయం, పంచాయతీ రాజ్, అనుబంధ రంగాలకు భారీగా నిధులు
- రైతు భరోసాకు రూ. 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు 12 వేల కోట్లు
- నిరుద్యోగ భృతిపై ఎలాంటి ప్రస్తావన రాకుండా బడ్జెట్ ప్రసంగం
- వృద్ధుల పెన్షన్ పెంపుపై కూడా క్లారిటీ ఇవ్వని సర్కార్
- ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పంచాయతీరాజ్ శాఖ భారీగా అలాట్ చేశారంటున్నవిశ్లేషకులు
- సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నాం
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం
- సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారన్న డిప్యూటీ సీఎం
- శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి శ్రీధర్ బాబు
- అసెంబ్లీ రేపటికి వాయిదా

చట్టం , హైదరాబాద్: 202526 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. రూ. 3,04,965 కోట్లతో కూడిన పద్దును ప్రవేశపెడుతున్నట్లు భట్టి తెలిపారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751గా ఉందని ఆర్థిక మంత్రి భట్టి తెలిపారు. వృద్ధిరేటు 9.6 శాతంగా ఉందని పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579గా ఉంటే... దేశ సగటుతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 1.8 రెట్లు ఎక్కువని బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 202526 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక పద్దులో ఎస్టీ సంక్షేమ శాఖకు రూ.17,169 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.3,591 కోట్లు,బీసీ సంక్షేమ శాఖకు రూ.11,405 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఐటీ శాఖకు రూ.7,704 కోట్లు పౌర సరఫరాల శాఖకు రూ.5,734 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.3,527 కోట్లు, రోడ్లు, భవనాల శాఖకు రూ.5,907 కోట్లు, పట్టణాభివృద్ధి శాఖకు రూ.17, 677 కోట్లు కేటాయిస్తున్నామని వివరించారు.

రాష్ట్రాన్ని అగ్రగామిగా..

గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని, విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు. ఓఆర్ఆర్ ఫేజ్ 2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుందని భట్టి తెలిపారు. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నామని, శ్రీశైలం నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో ఏఐ సిటీ, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ విభాగాలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రత్యేక అథారిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించామని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ రిజర్వేషన్లపై కమిషన్లు ఏర్పాటు చేసి అధ్యాయనం నిర్వహించామని భట్టి గుర్తు చేశారు. ఆయా కమిషన్లు ఇచ్చిన నివేదికలను శాసనసభ వేదికగా ఆమోదించామని తెలిపారు.

అసోంలో అమ్మోనియా ఫ్యాక్టరీ

- మహారాష్ట్రలో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే
- కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్
- యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయి
- రూ. 2 వేల కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదు
- కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

చట్టం న్యూఢిల్లీ: యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఈ కేబినెట్‌లో తీసుకున్న పలు నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వివరించారు. అలాగే ఈశాన్య రాష్ట్రమైన అసోంలోని నామ్‌రూప్ వద్ద రూ.10, 601 కోట్లతో అమ్మోనియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే బ్రహ్మపుత్రా వ్యాలీ ఫెర్టిలైజర్ ప్లాంట్‌లో అమ్మోనియా యూరియా ఉత్పత్తి చేపడతామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇది (పగోటే) నుంచి చౌక్ వరకు బీఓటీ పద్ధతిలో నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

ఢిల్లీకి మూటుల పంపే బడ్జెట్

చట్టం, హైదరాబాద్: తెలంగాణ బడ్జెట్ ప్రతిపాదనలపై మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు విమర్శలు సంధించారు. ఏ ఒక్క రంగానికి సమగ్ర బడ్జెట్ కేటాయింపుల్లేవంటూ మండిపడ్డారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన గ్యారంటీలకు ఎలాంటి నిధులు కేటాయించలేదని, ఇక వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించినట్టేనని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. శాసనసభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ రోజు రాష్ట్రంలోని పేదలు, రైతులు, ఆడబిడ్డలు అందరూ కూడా ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే భట్టి విక్రమార్క సుదీర్ఘ ఉపన్యాసం విన్న తర్వాత మాకు అర్థమైందంటే ఆరు గ్యారెంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. ఆరు గ్యారెంటీలకు తిలోదకాలు వేశారు, పాతరేశారని స్పష్టంగా అర్థమైంది. ఇది కాంగ్రెస్‌కు రెండో బడ్జెట్. ఈ బడ్జెట్‌ను చూసిన తర్వాత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ. 2500 నూరు రోజుల్లో ఇస్తామని ఓట్లు వేయించుకుని గెలిచి.. ఇప్పుడు మమ్మల్ని మోసం చేస్తున్నారని మహిళలు మండిపడుతున్నారు. మహిళలు నిరాశలో ఉన్నారు. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి పెద్ద మనషులు మోసం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

భట్టి బడ్జెట్.. బడా జూట్ బడ్జెట్



- గత బడ్జెట్‌దే మక్కీకి మక్కీ కాపీ కొట్టారు
- పేజీలు పెరిగింది తప్ప, పేదల సంక్షేమం పెరగలేదు
- మాజీ మంత్రి హరీశ్ రావు

చట్టం , హైదరాబాద్: అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ జూటా బడ్జెట్ అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌లో అబద్ధాలు, అతిశయోక్తులు తప్ప ఏమీ లేవని.. ఎన్నికల ముందు అన్ని చేస్తాం.. అధికారంలోకి రాగానే ఏమి చెయ్యమనే మాదిరి ఈ బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. ఎన్నికల ముందు ఏం అడిగితే అది ఇస్తామని హామీ ఇచ్చారని.. రేవంత్‌రెడ్డి బయట, అసెంబ్లీలో అబద్ధాలే మాట్లాడుతున్నారన్నారు. బడ్జెట్‌లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణం ఇస్తున్నారని.. రూ.20వేల కోట్లు ఇచ్చినం అంటున్నారన్నారి ఆరోపించారు. గతేడాది వచ్చే ఏడాది లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తం అన్నారని, మొత్తం వర్తిస్తదా అంటే లేదు 5లక్ష వరకే వర్తిస్తది అని జీవో 27 ప్రకారం అని అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారని గుర్తు చేశారు.

మక్కీకి మక్కీ..

5లక్షల వరకే వడ్డీ లేని రుణం, మిగతా రూ.15లక్షలకు మహిళలే వడ్డీలు కడుతున్నారన్నారు. మొత్తం డబ్బుకు వడ్డీ లేని రుణం ఇస్తే మీరు చెబుతున్నది నిజమన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలందరినీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్కూల్ విద్యార్థుల డ్రెస్ కుట్టు చార్జీలు రూ.75 ఇస్తున్నం అంటున్నారని.. గత బడ్జెట్‌లోనూ ఇదే చెప్పారని.. మక్కీకి మక్కీ కాపీ కొట్టారన్నారు. ఈ ప్రభుత్వం నిజంగా ఇస్తున్నదని.. అది రూ.50 మాత్రమేనన్నారు. రూ.75 ఇచ్చినట్లు రెండు బడ్జెట్లలో చెప్పుకున్నారన్నారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని బడ్జెట్‌లో చెప్పారని.. ఈ విషయంలో తాను చాలెంజ్ చేస్తున్నారని.. బీఆర్ఎస్ ప్రభుత్వం 6.47లక్షల కార్డులు ఇచ్చిందని తెలిపారు. అరచేతిలో వైకుంఠం, ఆద్యాంతం అబద్ధాలేనని.. 72 పేజీల భట్టి ప్రసంగం గురించి చెప్పాలంటే బడ్జెట్‌లో రెండు పేజీలు పెరిగింది తప్ప, పేదల సంక్షేమం పెరగలేదన్నారు. ఎన్నికల ముందు, అధికారంలోకి వచ్చాక కూడా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

డి ఎల్ పి ఓ సత్యనారాయణ రెడ్డికి సన్మానం చేసిన సెక్రెటరీ...

చట్టం బిచ్కుంద ; కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంచార్జ్ డిఎల్పిఓగా సత్యనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా విచ్చేసినందుకు గ్రామపంచాయతీ తరపున సన్మానించడం జరిగింది.. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది.. ఎంపీ ఓ కృష్ణ , కార్యదర్శి ,సిబ్బంది చంద్రకాంత్ ,వీరేశం, మహేష్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

సిఎం చిత్రపటానికి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

చట్టం బాన్సువాడ : బీర్కూరు మండల వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన లో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలలోని నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం స్కీం ను ప్రారంభించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం బీర్కూర్ మండల వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అలాగే అసెంబ్లీ లో sc వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లు ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ బీర్కుర్ మండల అధ్యక్షుడు పోగు పాండు, కిష్టాపూర్ గ్రామ అధ్యక్షుడు ఐనాల సాయిలు, అన్నారం అధ్యక్షుడు సాయిలు, బరంగెడ్గి అధ్యక్షుడు హన్మ గొండ, అనిల్, శ్రీనివాస్, బైరాపూర్ యూత్ ప్రెసిడెంట్ అజయ్, సంబాపూర్ బంగారు రవి, హన్మాండ్లు, రామచందర్, పీరయ్య, విఠల్, జగన్, సాజిద్, పిరుగొండ, సతీష్, రాందాస్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు అందజేత

చట్టం బాన్సువాడ : బాన్సువాడ మండలం కొత్తబాద్ గ్రామంలో ఉన్న ZPHS హై స్కూల్ విద్యార్థులకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్యాడ్స్ పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా ఏకగ్రత్తతో చదివితే మంచి విజయం మార్కులతో ఉతిర్నత సాదించగలరని వారు అన్నారు. అనంతరం బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వరరావు చేతుల మీదుగా ZPHS కొత్తబాధి విద్యార్థులకూ ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాం నాయకులు A. I. S. B ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్, గోపాల్ సింగ్, రాజా గౌడ్, దత్తు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బట్టి బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచింది : అర్బన్ ఎమ్మెల్యే

చట్టం, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 202526 సంవత్సరానికి సంబందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఉద్దేశించి ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతు.. తెలంగాణ సబ్బండా వర్గాలను మోసం చేసే విదంగా అన్ని వర్గాల ప్రజల ఆశలను నిరాశలుగా మార్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసారు తప్పితే వాటి అభివృద్ధికి గత బడ్జెట్ లో కానీ ప్రస్తుత బడ్జెట్ లో కానీ చిల్లి గవ్వ కూడా కేటాయింపులు జరగలేదన్నారు. తెలంగాణ స్వరాష్ట్రము కోసం అసువులు బసిన అమరుల కుటుంబాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని మండిపడ్డారు అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉద్యోగం, ఇళ్ళ ఊసే బడ్జెట్ లో లేదని అన్నారు. ఐటీ అభివృద్ధికి కేవలం 774 కోట్లు, కానీ మైనార్టీల సంక్షేమానికి 3,591 కోట్లు! అభివృద్ధికి బదులుగా మత పరమైన మోజుకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తూ యువత భవిష్యత్తుతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ సంకేమనికి లక్ష కోట్లు అన్ని ఎన్నికల ప్రచారం లో ఉదరకొట్టిన కాంగ్రెస్ గత బడ్జెట్ లో 9200 కోట్ల కేటాయించి ఈ బడ్జెట్ లో కేవలం 11,400 కోట్లు మాత్రమే కేటాయించారు బీసీ అభివృద్ధికి తక్కువ నిధులు కేటాయింపు అంటే వారిని అణగదొక్కే ప్రయత్నమే అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం అదనంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం అని బడ్జెట్ లో గొప్పలు పలికారు వాస్తవం ఏమిటంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో దాదాపు 900 మంది విద్యార్థులు నాసిరకం భోజనం తిని అస్వస్థతకు గురి అయ్యారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం అని బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెప్పారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంత మంది రైతు కూలీలకు 12 వేలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగులకు 4 వేల భృతి సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదన్నారు.

నూతన పోలీస్ కమీషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్ క్రాస్ బృందం

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్య ని రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ నిజామాబాదు జిల్లా శాఖ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి రెడ్ క్రాస్ చేపడుతున్న సేవ కార్యక్రమాలు వివరించారు. అందుకు గాను కమిషనర్ కూడా తలసేమియా పిల్లల కోసం త్వరలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, నిజామాబాదు డివిజన్ చైర్మన్ డా శ్రీశైలం, డా.రాజేశ్వర్, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిసి, కులగణన ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన రాష్ట్ర సర్కార్

- సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

చట్టం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : బిసి కులగణన ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన ఎమ్మెల్యేలకు, ప్రభుత్వానికి మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో బైక్ ర్యాలీలు నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం మిఠాయిలు పంచుకున్నారు ఇట్టి కార్యక్రమంలో వేములవాడ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకుల భరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వేములవాడ రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేదూరి రమేష్, రోమాల ప్రవీణ్ , కాంగ్రెస్ కార్యకర్తలు, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

త్యాగానికి నిలువెత్తు నిదర్శనం మంద కృష్ణమాదిగ

- కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.
- వర్గీకరణతో మాదిగ బతుకుల్లో వెలుగులు.
- డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి-రచయిత

చట్టం న్యూస్ జహీరాబాద్: జహీరాబాద్ లో ఎమ్మెస్సీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ సమన్వయంలో జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలోఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ శ్రేణులు అతిథి గృహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదిగల ఉద్యమ నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, రచయిత వేల గొతులు లక్షల డప్పులు మహా కళా ప్రదర్శన రాష్ట్ర కో ఆర్డినేటర్ డప్పోల్ల రమేష్ హాజరయ్యారు. పాలాభిషేకం అనంతరం ఆయన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. మాదిగ అమరవీరుల స్వప్నం వర్గీకరణ. కనుక ఈ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయం అమరవీరులకు అంకితం అని అన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించడం హర్షనీయమన్నారు. ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నడిపిన అలిసిపోని నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేశారు. దండోరా ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని అన్నారు. ఈ ఉద్యమాన్ని నడిపి విజయతీరాలకు చేర్చిన మందకృష్ణ మాదిగ వర్తమాన కాలపు సామాజిక పరివర్తకుడిగా, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు టింకు, మైఖేల్, రవి కుమార్, నిర్మల్, ప్రభాకర్,సుదీష్, రమేష్, దయానంద్, పద్మారావు, నవీన్ కుమార్, రాయికోటి నర్సింలు, మాచికొడుకు రత్నం, ప్రకాష్ మాదిగలు ఎంఈఎఫ్ నాయకులు రాంచందర్, వరాల్, ప్రవీణ్, సుధాకర్, శివకుమార్, జయరాజ్, మోజెస్, మోహన్ మాదిగలు మరియు నాయకులు సురేష్, రాజు, మధు, శివప్ప, జాన్, శ్రీనివాస్, సంగన్న, పెంటన్న, పక్షిరాజు, పవన్, రవి, సురేష్, జైపాల్, ప్రణయ్, ప్రిన్సీ, షాలేమ్, మనోజ్, సంపత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

చట్టం బిచ్కుంద; కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప ,డెలికేట్ విట్టల్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు యోగేష్, బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్ ఆధ్వర్యంలో .బుధవారం తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చెయ్యడం జరిగింది మరియు బీసీకి 42% రిజర్వేషన్ చేయడంతో బీసీ నాయకునికి సన్మానించడం జరిగింది. మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంతో ఎస్సీ నాయకునికి సన్మానించారు . ఈ సందర్భంగా అప్ప మాట్లాడుతూ. ఒకే రోజు మూడు ఘన విజయాలను ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని,రాజీవ్ యువ వికాస పథకం కింద నిరుద్యోగులకు బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ ప్రజా ప్రభుత్వం.. మూడు బిల్లులను ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవి పటేల్ ,పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగనాథ్, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నౌషా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజయ్ పటేల్, డైరెక్టర్ సాయిని అశోక్, మైనార్టీ నాయకుడు గౌస్ సెట్, ఖలీల్, పాషా సెట్, మునీర్ జలీల్ , తుకారం, బొగడ మీద సాయిలు, పోతులింగరం, బాలకృష్ణ, గుండె కల్లూరు మాజీ ఎంపీటీసీ రాజు పటేల్, దశరథ్ స్వామి, హాజీ బాలరాజ్, సిద్ధప్ప పటేల్ , గోపాలపల్లి శివ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

చట్టం, నిజామాబాద్ ప్రతినిధి : ఈ నెల 21, 22, 23 తేదీల్లో మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ లో జరిగే అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ రైతులకు పిలుపునిచ్చారు. మాక్లూర్ మండలం మాణిక్ బండర్ చెక్క దగ్గర బుధవారం అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతే రాజు అని చెప్పుకుంటున్న పాలకులు ఇవాళ రైతులను నిలువున దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు. నిజామాబాద్ పసుపు రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కనీసం మద్దతు ధర 20,000 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి లేని రైతులకు మూడు ఎకరాలు భూమి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసుకున్న లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ఆ భూమిని పేదలకు పంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నాందేడ్ లో జరుగు అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ 3 జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నిజామాబాద్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కులీ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయం

- మానవత్వం చాటుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.

చట్టం ఎల్లారెడ్డి : అనారోగ్య స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి భరోసగా రూ.5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ. ఎల్లారెడ్డి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గంపల కుమార్ అనారోగ్యంతో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆస్పత్రికి వెళ్లి గంపల కుమార్ నీ పరామర్శించారు.అనారోగ్య స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం అడిగి తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆపత్కాలంలో ఆపద్బాంధవుడుగా మానవతా దృక్పథంతో గంపల కుమార్ కు తన వంతుగా రూ.5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, అధైర్య పడోద్దు, ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆరోగ్య విషయం అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయనతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సామెల్, జంగమయ్యపల్లి పవన్ (ప్రవీణ్) తదితరులు ఉన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : వేములవాడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించినందుకు అమరుల ఆత్మలకు శాంతి చేకూరినట్లే అని భావిస్తున్నామని ఎమ్మార్పిఎస్ నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు, మాదిగ ఉప కులాలు సంబరాలు జరుపుకుంటూ టపాకాయలు పేలుస్తూ సంభరాలు జరుపుకొని ముఖ్యమంత్రికి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అవునూరి ప్రభాకర్, గుండా తామస్, వేములవాడ మండల అధ్యక్షులు ఆవునూరి లచ్చన్న, మేక చంద్రశేఖర్, మల్యాల శ్రీనివాస్, దొబ్బల ఆనంద్, గుడిసె మనోజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నేదూరి నర్సయ్య, ఆవునూరి తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను త్రీవ్రంగా కండిస్తునాం

- రాష్ట్ర ప్రజలపై చిత్త శుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎదురుకుంటాం
- ప్రజల తరుపున పోరాటం చేస్తాం

చట్టం బోథ్ : బుధవారం జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న బోథ్ మండల BRS నాయకులని SI ప్రవీణ్ వారి బృందం కలిసి మార్గమధ్యలో అరెస్ట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రతిపక్ష BRS పార్టీ చేస్తున్న ప్రజా పోరాటానికి ప్రభుత్వ అధికారంతో బోథ్ మండల BRS పార్టీ నాయకులను నేడు అరెస్టు చేయడం సారి కదాని BRS పార్టీ సీనియర్ నాయకులూ తాజ మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పేద ప్రజలకు మోసం చేస్తూ ఇస్తానన్న హామీలు నెరవేర్చకుండా ప్రజలను రైతులను. యావత్ మహిళా లోకాన్ని మభ్య పెడ్తున్న రేవంత్ సర్కారు కి వ్యతిరేకంగా BRS పార్టీ చేస్తున్న పోరాటానికి ఈరోజు అక్రమంగా అరెస్టులు చేయడం. మంచిది కాదని మీరు కొనసాగిస్తున్న నిరంకుశ పాలనకు రాష్ట్ర ప్రజలు చేరమగీతం పాడడం తథ్యం అని అన్నారు.
మీ కుట్రలకు కుతంత్రాలకు అదిరేది బెదిరేది లేదని.. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజల తరుపున పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని మండిపడ్డారు. వీరితో పాటు BRS పార్టీ సీనియర్ నాయకులు బోథ్ తాజా మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు..

కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇన్చార్జిగా బత్తిని కమల్ గౌడ్

చట్టం ముస్తాబాద్ : కేటీఆర్ సేన సోషల్ మీడియా చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జిగా బత్తిని కమల్ గౌడ్ నియమితులయ్యారు. నియామకం చేసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మింగని మనోహర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ప్రజా పాలన పేరు చెప్పి అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విషయంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బత్తుల కమల్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇట్టి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గారికి మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చొప్పదండి నియోజకవర్గం కేటీఆర్ సేనను బలోపేతం చేస్తూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చేదాక ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూ పథకాలు నెరవేరే దాకా ప్రజల పక్షాన కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం పూర్తిగా కరువు కోరల్లోకి వెళ్లిందని మళ్లొకసారి కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన పోచమ్మ బోనాలు...

చట్టం, రామకృష్ణాపూర్: ప్రతి యేటా ఉగాది పండగకు ముందు సింగరేణి ప్రాంతంలో ఆనవాయితీగా వచ్చే పోచమ్మ బోనాలు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏ జోన్ ఏరియా ప్రాంతంలో ఉండే మహిళా భక్తులందరూ నెత్తిమీద పోచమ్మ బోనాలను ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ పోచమ్మ బస్తిలోని పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి బోనం సమర్పించి ఎంతో భక్తి శ్రద్ధలతో టెంకాయలు కొట్టి పసుపు కుంకుమ చల్లి కోళ్లు, మేకలను బలి ఇచ్చి అమ్మ పోచమ్మ తల్లి... మా కుటుంబాలను చల్లగా చూడవమ్మా...అంటూ తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తుల సందడితో పోచమ్మ దేవాలయం జనసందోహంగా మారింది.

ఏడాది ప్రజాపాలనలో 20 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి జరిగింది

చట్టం ధర్పల్లి.;కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలనలో మన రూరల్ నియోజకవర్గానికి 20 కోట్ల తో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్ పునరుద్ ఘాటించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ప్రధానంగా విద్య ,వైద్యం రవాణా సదుపాయాలు కావాలని వాటిలో అత్యంత అనుభవం ఉన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన మార్కు అభివృద్ధి చూపించారాణి స్పష్టం చేశారు. ఒక్కదర్పల్లి మండలానికి ఐదు కోట్లతో సీసీ రోడ్లను వేయించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని తెలిపారు....దినేష్ కులాచారి నిజాలు తెలుసుకొని మాట్లాడాలి....బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి నిజానిజాలు తెలుసుకోని మాట్లాడలేక ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఆయన జిల్లా అధ్యక్షుడిగా అనర్హుడని బాలరాజ్ విమర్శించారు. నిజాంబాద్ జిల్లాకు మంజూరైన జోహార్ నవోదయ పాఠశాల రూరల్ నియోజకవర్గం లో కలిగోటకు మంజూరు అయిందని పొంతన లేని మాటలు మాట్లాడారని, అలాంటిదే ఉంటే దానికి సంబంధించిన పత్రాలు బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాకు మంజూరైన పాఠశాలను ఎవరికైనా అడిగే హక్కు ఉంటుందని సూచించారు. జవహర్ నవోదయ పాఠశాల నిర్మించడానికి రవాణా సౌకర్యాలు వైద్య సదుపాయం తదితర సౌకర్యాలు ఉన్న చోటనే పాఠశాల నిర్మించుకోవడానికి వీలుంటుందని దీనికోసం మన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని సూచించారు. దినేష్ ను వెంటనే జిల్లా అధ్యక్షుడిగా తొలగించాలని ఎంపి అరవింద్ కు సూచించారు. రాజకీయ పరిపక్వత లేని ఆసమర్థిని జిల్లా బిజెపి అధ్యక్షుడుగా నియమించి ఎంపీ తనకు తానే అవమానించుకుంటున్నారని, హితవు పలికారు. వెంటనే సమర్థుడైన బిజెపి జిల్లా నాయకున్ని నియమించాలని ఆయన సలహా ఇచ్చారు. లోక్సభ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల్లో హామీల్లో భాగంగా బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో, తెలంగాణలో తమ పార్టీని ప్రజలు ఆశీర్వదించారాణి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్యాయం జరగకూడదని, తెలంగాణలో 58 శాతం మంది బీసీలు ఉన్నారని లెక్క తేల్చారన్నారు. వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు, ఎస్సీ వర్గీకరణకు, బీసీ కులగనునకు చట్టబద్ధత కల్పించారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటినీ కాంగ్రెస్ పార్టీ నిలుపుకుంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి, ఓన్నజీపేట్ సింగల్ విండో చైర్మన్, మండల కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, పుప్పాల సుభాష్, సిహెచ్ .శ్రీనివాస్, ఇతర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పశువులకు నీటి సమస్య లేకుండా చూడాలి

- ప్రత్యేక అధికారితో చరవాణిలో మాట్లాడిన వెల్లుట్ల సంతోష్ కుమార్.

చట్టం ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం లక్షలు నిధులు వేచ్చించి నిర్మించిన నీటితొట్టీ లు నిరుపయోగంగా మారాయి అని గ్రామస్తులు అన్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ వెల్లుట్ల గ్రామ నీటితొట్టిల ను పరిశీలించారు. పశువుల నీటి తొట్టి నిర్వహణ సక్రమంగా లేక శిథిలావస్థ తో పాటు చెత్త కుండీ నీ తలపిస్తున్నాయి. దీంతో వెల్లుట్ల గ్రామంలో పశువులను నీటి తొట్లల్లో నీరులేక నీటి కోసం చెరువులకో, లేక బోరుబావుల వద్దకో తీసుకొని వెళ్ళాల్సిన పరిస్థితున్నాయి. ప్రభుత్వం మూగ జీవాలకు తాగునీరు అందించేందుకు శిధిలావస్థలో వున్న నీటి తొట్టె లను శుభ్రం చేసి నీటినీ నింపి గ్రామ రైతుల పశువుల కు నీటిసౌకర్యం కల్పించలని శిథిలావస్థకుచేరిన వాటిని నీటితొట్లలో పిచ్చిమొక్క లు, చెత్తచెదారంతో నిండి నిరుపయోగంగా ఉన్న వాటిని శుభ్రం చేయాలని అధికారులతో చారవాని లో మాట్లాడారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టు కుని సంబంధిత అధికారులు తమ గ్రామాలలో శిథి లావస్థలో వున్న నీటి తొట్టెల ను వెంటనే బాగుచేయించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యమా రాజయ్య, ఓట్లమ్ సాయిలు , ప్రకాష్ ,కన్నెబోయిన బాపురాజు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం మోసపూరితమైనది

- యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చట్టం ఎల్లారెడ్డి : రాజీవ్ యువ వికాస పథకంతో మరో సారి యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిజేపీఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ అన్నారు.దూడకు తాగమని, ఆవుకు తన్నమని చెప్పినట్టు ఉంది ఈ పథకం ఉందని ఎద్దేవా చేశారు. గత రెండు మూడు నెలల క్రింతం కొత్త రేషన్ కార్డులు అని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం...కొత్త రేషన్ కార్డ్ కావాలంటే ఖచ్చితంగా ఇంతకు ముందు ఉన్న కార్డ్ నుండి పేరును తొలగించాలని షరతులు పెట్టింది.కొత్త రేషన్ కార్డ్ కోసమని కొన్ని లక్షల సంఖ్యలో ఉన్న యువత పేర్లను తొలగించి కొత్త రేషన్ కార్డ్ కి అప్లై చేశారు. మరి ఇప్పుడేమో రేషన్ కార్డులో పేరుంటేనే రాజీవ్ వికాసం పథకానికి అర్హులు అని ఒక మెలిక పెట్టింది. దీని వలన ఎంతో మంది అవకాశం ఉన్న యువత నష్టపోతున్నారు. అయ్యా ముఖ్యమంత్రి గారు మీకు మీరు పెట్టే పథకాలకు,మతిలేని అర్హతలకు దణ్ణం. మీరు సోయి ఉండి పెడుతున్నారా..!లేక యువతను మోసం చేయడమే మీ కాంగ్రెస్ పార్టీ ఎజెండానా, ఇప్పటికైనా మీ మోసపూరితమైన పథకాలకు స్వస్తి చెప్పి యువతకు అన్యాయం జరగకుండా ఆపండి అన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

చట్టం నిజాంసాగర్ :నిజాంసాగర్ మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు, రాజీవ్ యువ వికాసం మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోద పరిచినందుకు గాను నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో భుదవారం పాలాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ... ఒకే రోజు మూడు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం ప్రజా ప్రభుత్వం ఘన విజయం అని అన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కింద నిరుద్యోగులకు బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ ప్రజా ప్రభుత్వం గర్వించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్ ,ప్రతాపరెడ్డి, గైని జగన్, ప్రజా పండరి, కిష్టారెడ్డి, వెంకటరామిరెడ్డి, గౌస్ పటేల్, అనీస్ పటేల్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాలకు భూమి పూజ

చట్టం ధర్పల్లి;ధర్పల్లి మండల కేంద్రంలో ఆరోగ్యశాఖ నిధులు 40 లక్షలతో రెండు ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించడానికి బుధవారం అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలిసి భూమి పూజ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజు మాట్లాడుతూ వైద్య సదుపాయం ప్రజలకు అత్యవసరమని, ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్యం మరింత చేరువవుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. బాలాజీ, ఆర్ఐ .రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి ,సురేందర్ గౌడ్, పుప్పాల సుభాష్ సిహెచ్. శ్రీనివాస్, భోజేశ్వర్, నవ్సీ నాయక్ ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణి

చట్టం నిజాంసాగర్ :నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మనకోసం మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పట్లోల్ల కిషోర్ కుమార్ పరీక్షా ప్యాడ్లను అందజేశారు.350 విద్యార్థులకు తన స్వంత డబ్బులతో పరీక్షా ప్యాడ్లను అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని కోరారు. పదో తరగతి ఉనత చదువులకు కీలకం అని అన్నారు. భయం వీడి జీవిత లక్ష్యంగా పెట్టుకుని పరిక్షలు రాయలని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సహాయం చేస్తున్న మనకోసం మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పట్లోల్ల కిషోర్ కుమార్ దాతృత్వానికి మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి అభినందించారు.

దత్తత జిల్లాకు దక్కని ధనం

- రాష్ట్ర బడ్జెట్ లో ఆదిలాబాద్‌కు అన్యాయం
- ముఖ్యమంత్రి దత్తత జిల్లా ఆదిలాబాద్‌కి
- ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామం పిప్రి కి బడ్జెట్ లో గుండు సున్నా
- బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్

చట్ట, బోథ్ : అసెంబ్లీలో పొందుపరిచిన ఆర్థిక సంవత్సరం 2025 26 రాష్ట్ర బడ్జెట్ లో దత్తత జిల్లాకు ఈసారైనా ప్రత్యేక నిధులు కేటాయిస్తారని ఎదురు చూశామని కానీ దత్తత జిల్లాకు ధనం దక్కలేదని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. భట్టి విక్రమార్క గారు పొందుపరిచిన బడ్జెట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దత్తత జిల్లా ఆదిలాబాద్ కు అన్యాయం జరిగిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నవంబర్ 25న ఆదిలాబాద్ లో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వంలో ఈ ఆదిలాబాద్ జిల్లాను ఇందిరమ్మ రాజ్యం దత్తత తీసుకుంటుందని మాట ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి తర్వాత ఇంద్రవెల్లిలో నాగోబా దర్శనానికి 2024 ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ఎన్నికల సమయంలో మాటిచ్చినం అని రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం అభివృద్ధి చేస్తామని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా 2 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్లు కేటాయించిన ఆదిలాబాద్ జిల్లాకి మాత్రం ఒక్క రూపాయి కూడా దక్కలేదని మజర్ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో విద్య ఉపాధి కొరకు మంజూరు అయిన ఇంజినీర్ కళాశాల, వ్యవసాయ కళాశాల, ఐటీ టవర్ అన్ని కేసీఆర్ ప్రభుత్వంలోనే వచ్చాయని మరి కాంగ్రెస్ దత్తత జిల్లాను ఏం అభివృద్ధి చేసినట్టు అని ప్రశ్నించారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి కేటాయించిన నిధుల లాగే ఆదిలాబాద్ జిల్లాకు కూడా మంజూరు చేసి అభివృద్ధి చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. కొడంగల్ డేవేలప్మెంట్ అతారిటీ లాగే ఆదిలాబాద్ జిల్లాను సైతం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ ప్రజలను ఓట్ల కోసం మాత్రమే వాడుకోకుండా కొడంగల్ ను ప్రత్యేక నిధులు మంజూరు చేసి మోడల్ నియోజకవర్గం చేస్తానని జీవో నం. MS. No. 14 ను విడుదల చేశారని మరి ఆదిలాబాద్ జిల్లాను ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రశ్నించారు.

సిమెంటు రోడ్ల పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి

- గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి

చట్టం రెంజల్ : సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి సూచించారు.బుధవారం రెంజల్ మండలం బోర్గాం గ్రామంలో చేపడుతున్న సిమెంటు రోడ్డు పనులను మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు.రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని హితవు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు ప్రగాఢ నమ్మకం ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజల సంక్షేమం అభ్యున్నతి అభివృద్ధి ధ్యేయంగా సాగిస్తున్నామని పేర్కొన్నారు. రెంజల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుల కృషి పట్టుదల గ్రామాల అభివృద్ధికి పన్నె తెచ్చి పెడుతున్నాయని నాయకులపై పొగడ్తలు చేశారు.యువ నాయకుల కృషితోనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. రెంజల్ మండలం యువ నాయకులను ఆదర్శంగా తీసుకొని నాయకులు కార్యకర్తలు పట్టుదలతో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కార్తిక్ యాదవ్,మండల యూత్ అధ్యక్షులు గైని కిరణ్,గ్రామ అధ్యక్షులు చీరడి రవి ,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిన్నోల్ల రాకేష్,సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ,సిద్ధ సాయిలు,అడ్వకేట్ మెత్రి ప్రకాష్,రాజు,గైన శివకుమార్,నాగేష్,హన్మాండ్లు,నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద. 12 వేల రూపాయలు ఇవ్వాలి సిపిఎం డిమాండ్

చట్టం జుక్కల్;రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఆత్మీయ భరోసా ఇస్తానని చెప్పి ఇప్పుడు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి ఉపాధి హామీలో పని చేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని. సిపిఎం. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి లేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. జాబ్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డ్ ఇవ్వడం లేదని చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అమలు చేయకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. మరోపక్క భూమి లేకున్నా భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం లేదు.మరి గ్రామీణ స్థాయిలో నివసిస్తున్న ఇలాంటి పేదల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు. ఇండ్ల స్థలాలు. నూతన రేషన్ కార్డులు. నూతన పెన్షన్స్. బీడీ కార్మికుల పెన్షన్స్. కోసం అనేకమంది ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వము అర్హులైన ప్రతి ఒక్కరికి. ఇందిరమ్మ ఇండ్లు. ఇండ్ల స్థలాలు. నూతన రేషన్ కార్డులు. నూతన పెన్షన్స్. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ షాపుల ద్వారా 14 రకాల. నిత్యవసర సరుకులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి. సురేష్ గొండ డిమాండ్ చేశారు..ఎన్నికల సందర్భంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే పై డిమాండ్లు అన్ని పరిష్కరించాలని లేనిచో వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను ప్రజలు తిరస్కరించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

మాతృశ్రీ హైస్కూల్ లో రెడ్ కలర్ డే వేడుకలు

చట్టం కోరుట్ల : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని బోయవాడలో గల మాతృశ్రీ హైస్కూల్లో బుధవారం రెడ్ కలర్ డే సెలబ్రేషన్ జరిగింది. ఇందులో భాగంగా కరస్పాండెంట్ ఇందూరి రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ పద్మరాణి, ఉపాధ్యాయ బృందం, పిల్లలు అందరూ కలిసి ఈ రెడ్ కలర్ డే ను జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలు అందరూ నర్సరీ నుండి 9th క్లాస్ వరకు రెడ్ కలర్ డ్రెస్ లో రావడం జరిగింది. వాట్ ఇస్ ద ఇంపార్టెన్స్ ఆఫ్ రెడ్ కలర్ అని చెప్పడం జరిగింది. క్యారెట్, బీట్రూట్, ఖరబూజ, రెడ్ చిల్లి, ఎర్ర ఉల్లిగడ్డ, ఆపిల్, దానిమ్మ, ఇంకెన్నో రకరకాల రెడ్ కలర్ కి సంబందించిన వస్తువులు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాతృశ్రీ కరస్పాండెంట్ ఇందూరి రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందానికి, పిల్లలకి, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

పది పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు చేపట్టండి

- జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

చట్టం, నిర్మల్ ప్రతినిధి : జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల,ఐపీఎస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 9129 విద్యార్థులకు 47 పరీక్షా కేంద్రాల లో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగాపరీక్షా కేంద్రాల వద్ద ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 BNSS అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలును తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

- నిర్మల్ జిల్లా పిడిఎస్యు ఆందోళన

చట్టం, నిర్మల్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని నిర్మల్ జిల్లా పిడిఎస్యు జిల్లా అధ్యక్షలు సింగారి వెంకటేష్ అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57శాతం అంటే 23108 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించుకుంది దాన్ని కూడా అమలు చేయాలని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ బడ్జెట్ తో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం సాధ్యం కాదని అన్నారు రాష్ట్రంలో విద్యాభివృద్ధి బాగుపడాలంటే రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. లేనియెడల ఈనెల 21న అసెంబ్లీ ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించార ఈ కార్యక్రమంలో రాజు, నవీన్, వెంకటేష్ రాహుల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

బిదిరెల్లిలో పశు వైద్య శిబిరం

చట్టం, బాసర : నిర్మల్ జిల్లా బాసర మండలంలోని బిదరెల్లి గ్రామంలో భైంసా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గ మాజీ సొసైటీ చైర్మన్ మాధవ్ రావు పటేల్ ముఖ్య అతిథి గా భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, మాజీ MPP విశ్వనాథ్ పటేల్ చెంగాడే, EX సర్పంచ్ దిగంబర్ పటేల్ సక్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా (80) పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, వివిధ వ్యాధి గ్రాస్త పశువులకు బాసర మండల పశువైద్యాధికారి DR గోపాల్ మహాజన్ ఆధ్వర్యంలో ఉచిత చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ బాసర పశువైద్య సిబ్బంది బిడ్రెలి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘాల నాయకులు

చట్టం, ముధోల్ : బీసీలకు 42. శాతం రిజర్వేషన్ల ను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంఘాల తరపున ధన్యవాదములు, అదే విధంగా బీసీ ఉపకులలైన ఏ. బి. సి. డి. గ్రూపు లొ ఉన్న వారికి గ్రూపు ల వారిగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను ప్రకటించాల్సిన, బాధ్యత కూడా రాష్ట్రా ప్రభుత్వం పై ఉందని, తెలంగాణా బీసీ. ఏ. కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి నేడు భైంసాలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా పోశెట్టి మట్లాడుతూ బీసీలో ఉన్న చేతి వృత్తులు, సేవ కులాల, సంచార జాతుల వారు విద్య ఉద్యోగా ఆర్థిక సామాజిక, రాజకియ రంగాలలో ఎంతో వెనక బడి ఉన్నారు. వీరికోసం ఏ. బి. సి. డి. వర్గీకరణ ప్రకారం వీరికి సకల సామజిక రంగాల్లో రావాల్సిన రిజర్వేషన్లను కేటాయించి అమలు జరపాలని డిమాండ్ చేశారు. అంతె కాక రానున్న స్తానిక ఎన్నికల్లో ఈ వర్గాల వారు రాజకీయంగా ఎదగటానికోసం, ఏ. బి. సి. డి. వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లను అమలు జరిపి వీరి అభివృద్ధి కోసం కృషిచేయాలని అయన అన్నారు. ఎందుకంటె ఇంత వరకు స్థానిక ఎన్నికలో కనీసం గ్రామా పంచాయతీ సభ్యునిగా కూడా లేని కులాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇలాంటి కులాల వారు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ లుగా లేని కులాలైన, రజక, నాయి బ్రాహ్మణ, గంగా పుత్ర, వడ్డెర, మెదరి, మేర, జంగం, బుకయ్యవార్లు, వడ్రంగి. కమ్మరి కుమ్మరి ఔషలి, తదితర కులాలె ఎన్నో రాజ్యాధికారానికి, అంటరాని వారిగా సమాజంలో ఉన్నారు. వీరందరు కనీసం స్తానిక ఎన్నికల్లో గెలవాలి, అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా ఈ వర్గాల కోసం

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎన్టిపిసి పోలీసులు

చట్టం రామగుండం కమిషనరేట్:బుధవారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో ఎన్టీపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో ఎన్టీపిసి మెటీరియల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మాల మల్లేశం కరీంనగర్ అనునతడు సీలేరు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో 12 కేజీల గంజాయి గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసి తన యొక్క కారు మారుతి స్విఫ్ట్ లో లోడ్ చేసుకొని సీలేరు నుండి వయా కొత్తగూడెం, ములుగు, ఏటూరునాగారం మీదుగా ఎన్టీపిసి ప్రాంతానికి వచ్చి ఇక్కడ లేబర్లకి కొంత మొత్తం అమ్మి సొమ్ము చేసుకొని మిగిలినది కరీంనగర్లో నివాసముండే తన ఇంటిలో దాచిపెట్టి తరువాత అమ్ముంకుందామని తీసుకవెళ్ళుతుండగా, మార్గం మధ్యలో ఎన్టీపిసి పోలీస్ లు పట్టుకొని నిందితుడి వద్ద నుండి 12 కేజీల గంజాయి, కారును స్వాధీన పరుచుకున్నారు.

సితాయిపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చట్టం ధర్పల్లి. ;సీతయ్యపేట్ గ్రామంలో బుధవారం సిసి రోడ్డు నిర్మాణాన పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మించడానికి ఇప్పటివరకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో 5 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, పనులు కూడా పూర్తి అయ్యాయని, ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ .బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి సురేందర్ గౌడ్ పుప్పాల సుభాష్ సిహెచ్ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఆశన్న, లోక్కిడి రాములు, దత్తు నాయక్ అబ్దుల్ హమీద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

శివనామ సప్తలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చట్టం బిచ్కుంద; కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం సెట్లూరు గ్రామంలో అఖండ శివనామ సప్త ఆరవ రోజు కొనసాగుతుంది శివనామ సప్త కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు డెలికేట్ విఠల్ రెడ్డిని గ్రామ పెద్దలు శాలువాతో సన్మానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్ ,బిచ్కుంద మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్ ,యువజన కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ ,వీరికి కూడా గ్రామ పెద్దలు సన్మానం చేశారు మరియు సెట్లూరు గ్రామ పెద్దలు శివరాజ్ పటేల్, రాజు పటేల్ ,సురేష్ పటేల్, తేజ రావు పటేల్ ,కాలోజి నాగనాథ్ ,అడి కె గంగాధర్, లక్కవర మాధవరావు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహేష్ గుప్తా

- ఘనంగా సన్మానించిన దేవాలయం నిర్వాహకులు

చట్టం న్యూస్ శివ్వంపేట : మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో గౌడ సంఘం తరపున ఇటీవల నిర్వహించిన ఎల్లమ్మ దేవి దేవాలయంలో ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా, బుధవారం నాడు పూజలు నిర్వహించారు. గౌడ సంఘం సభ్యులు ఆహ్వానం మేరకు మహేష్ గుప్త దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయం నిర్వాహకులు మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తాను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఈ దేవాలయం అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భక్తి భావం అనే సంకల్పంతో దాదాపు చాలా గ్రామాల్లో నిర్మిస్తున్న దేవాలయాలకు తాను విరాళాలు కూడా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు ఆర్.రమాకాంత్ రెడ్డి, శేఖర్ గౌడ్, పండరి గౌడ్, వజ్జ హరీష్, తదితరులు ఉన్నారు.

అసత్య వార్త కథనం,అబద్ధపు ఆరోపణలు చేసిన ఆటో డ్రైవర్ల పై పిర్యాదు


Telangana State Police Department
Reception Centre Acknowledgement
Police Station : Basanthnagar District : Ramagundam
Acknowledgment Number : RM/BSNR_RMGD/190325/00189
Date & Time of Submission : 19-03-2025 10:30
Applicant Name : satyanarayana bobbili Service Name : Petition

చట్టం రామగుండం కమిషనరేట్: మోటర్ వాహనాల చట్టం నియమ నిబంధనలు పాటించక పోవడం అందుకు విరుద్ధంగా ఆటో మధ్యలో చెక్క పట్టి పెట్టి డ్రైవర్ సీట్ కు ఇరువైపులా సీట్లు ఏర్పాటు చేసి పరిమితికి మించి 22 మంది స్కూల్ పిల్లలను, 12 నుంచి 15 మంది ప్రయాణికులను రవాణా చేస్తున్న పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొడపత్రి శ్రీనివాస్ ఇతని ఆటో నెం:టియస్ 22 టి 0545 పై తగు చట్టపరమైన చర్యల గురించి రాఘవపూర్ కు చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ అను అతను ప్రెస్ రిపోర్టర్ అని కాకుండా స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ గా ప్రజా ప్రయోజనార్థం స్కూల్ పిల్లలు అంతే కాకుండ ప్రయాణికులు సురక్షిత ప్రయాణం , భద్రత ఉద్దేశ్యంగా పరిమితికి మించి రవాణా చేస్తున్నాడని తేదీ: 25/11/2024 రోజున కొడపత్రి శ్రీనివాస్ పై ఆటో పై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అట్టి ఫిర్యాదు జిల్లా రవాణాధికారి కార్యాలయం పెద్దపల్లి కి ప్రజావాణి నుండి చర్యల కై బదిలీ కావడంతో స్పందించిన పెద్దపల్లి జిల్లా రవాణాధికారి కార్యాలయం అధికారులు ఆటో పై ప్రత్యేక దృష్టి పెట్టి కొడపత్రి శ్రీనివాస్ ఆటోను సీజ్ చేసి 12150/ (12 వేల ఒక వంద యాభై రూపాయలు) అపరాధ రుసుము వసూలు చేశారు. ఆటో సీజ్ , అపరాధ రుసుము రూ.12150 కారణంగా అబద్ధపు ఆరోపణలు చేసిన కొడపత్రి శ్రీనివాస్:ఆ సంఘటనను విషయాన్ని మనసులో పెట్టుకొని కొడపత్రి శ్రీనివాస్ తనపై కక్షతో ఎలాంటి సాక్షాధారాలు లేకుండా తేదీ : 12 /12/2024 రోజున రాఘవపూర్ లో ఆటో డ్రైవర్ల బంద్ ను నిర్వహించి, ఆటో డ్రైవర్ లను డబ్బులు అడిగాడని అబద్ధాలు మాట్లాడారని అంతే కాకుండా మరో ఆటో డ్రైవర్ అర్కుటి రమేష్ ద్వారా కూడా డబ్బులు అడిగాడని మాట్లాడించారు. నిజా నిజాలు తెలుసుకోకుండా నమస్తే తెలంగాణ దిన పత్రికలో బొబ్బిలి సత్యనారాయణ ఒక్కో ఆటోకు వెయ్యి (1000) రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని రాఘవపూర్ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ శిలారపు కిషన్ అను వ్యక్తి తనపై అసత్య వార్త కథనం , హింసను ప్రేరేపించే విధంగా వార్తను రాశాడని తేదీ : 13 /12/2024 రోజున ఈ వార్త పత్రికలో రావడం కారణంగా సమాజంలో తనకంటూ ఉన్న పరువు , ప్రతిష్ట , గుర్తింపు స.హ.చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ , ప్రెస్ రిపోర్టర్) అయినా తనకు భంగం వాటిల్లిందని కాబట్టి నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ కిషన్ పై,ఆటో డ్రైవర్ కొడపత్రి శ్రీనివాస్ పై , ఆటో డ్రైవర్ అర్కుటి రమేష్ పై తగు చట్టపరమైన చర్యలు చేపట్టాలని బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 19 మార్చి 2025 బుధవారం రోజున బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కి అన్ని సాక్షాధారాలతో కూడిన ఫిర్యాదు దరఖాస్తు ఇచ్చారని ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్: షబ్బీర్ అలీ

చట్టం కామారెడ్డి ప్రతినిధి ;రాష్ట్ర బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాను సలహాదారుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశానని వివరించారు. మైనార్టీ శాఖకు రూ.3,591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.11,405 కోట్లు కేటాయించామన్నారు. రూ.3,04,965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ ఉందని పేర్కొన్నారు

ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదం

- ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

చట్టం, నారాయణఖేడ్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్, క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ ఆధ్వర్యంలో తడ్కల్ లో బుధవారం బసవేశ్వర చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పులతో బాణాసంచాలు పేలుస్తూ డప్పు చప్పులతో నాట్య ప్రదర్శనలు, సంబరాలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నినాదాలు చేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మాదిగ సోదరులు ఘనంగా పాలాభిషేకం చేశారు. మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. నారాయణఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన పొందిందన్నారు. జనాభా ప్రతిపాదికనా ఏదైతే మేము కోరుకున్నామొ మా జనాభా ప్రకారం 11శాతం కోరడం జరిగింది. దానికి కోసం కూడా భవిష్యత్తులో పోరాటం చేస్తామన్నారు. ఈ అసెంబ్లీలో ఆమోదించినటువంటి బిల్లును స్వాగతిస్తున్నామన్నారు. మా కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ దేశంలో మూడు ఉద్యమాలు జరిగినాయి. మొదటిది స్వాతంత్రం ఉద్యమంలో అనేకమంది అమరవీరులు అయినారు. రెండవది తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది అశ్రువులు బాసినరు. మూడవది మాదిగ దండోరా ఉద్యమంలో 24 మంది అమరులైనారు. అనేకమంది త్యాగాలు విడిచిపెట్టిన కుటుంబాలను ఆదుకోవాలని, ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయో ఆ కుటుంబాలకు అందజేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ఎస్సీలు ఉన్న 59 కులాలను సమానంగా పంచాలని లేకుంటే ఉద్యమం చేపడుతామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

"తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ " మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదించిన సందర్భంగా ఇన్ని సంవత్సరాలుగా అండగా ఉన్న ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు పత్రిక విలేకరులకు, పోలీసు శాఖ వారికి,పరిపాలన అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం అమరవీరుల త్యాగం కు దక్కిన ఫలితం ఈ వర్గీకరణ ఉద్యమం కై తన జీవితాన్ని త్యాగం చేసిన మందకృష్ణ మాదిగ కి యావత్ మాదిగ సమాజం చాలా రుణపడి ఉంది. మాదిగ సమాజం ఇప్పుడు, ఎల్లప్పుడూ మందకృష్ణ మాదిగ కి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య బాన్సువాడ సాయిలు, సహకార దర్శి చిలుక గంగారం, డప్పుల అధ్యక్షులు ఎం.యాదయ్య, ఉపాధ్యక్షులు మోషే, ప్రధాన కార్యదర్శి లింగోల గంగారం, చాప్ట పవన్ కుమార్, మోజెస్, యం .జైపాల్, గాంధీనగర్ యేసు, చిలుక నవీన్, లింగోల సాయిలు,, ఎర్రోళ్ల రాజు,జబ్బ సాయికుమార్ జబ్బా నాని, మేత్రి బాలయ్య మేత్రి, యేసయ్య, జంగ్గి బి,తుకారాం, మేత్రి, నర్సింలు, మేత్రి జైపాల్, మేత్రి కిష్టయ్య, వాల్మూర్ మాణిక్, మేత్రి తుకారాం, ఎర్రోళ్ల యాదయ్య, ఎర్రోళ్ల మల్లయ్య, ఎర్రోళ్ల రమేష్ ఎర్రోళ్ల రాజు, ఎర్రోళ్ల పర్వయ్య, ఎర్రోళ్ల నవీన్, దొడ్డు సాయిలు, చిలక రాములు, జోగు పోచయ్య, వజ్రకండి సాయిలు, గాంధీనగర్ సందీప్, ఎర్రోళ్ల నాగేష్, ఎర్రోళ్ల ఆకాష్, ఎర్రోళ్ల సామ్సన్, ఎర్రోళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేసిన జిల్లా డిప్యూటీ వైద్యాధికారి

- రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి

చట్టం, శివ్వంపేట :మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేటు ఆసుపత్రిని డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సృజన, బుధవారం నాడు అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. శివ్వంపేట లోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేటు ఆసుపత్రి పై వస్తున్న ఫిర్యాదులపై జిల్లా వైద్యాధికారి బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి అందులో డాక్టర్లుగా పనిచేస్తున్న వారికి అర్హత ఉందా లేదా అని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇదిలా ఉండగా గూడూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అదే ఆసుపత్రిలో వైద్యం వికటించి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబీకులు ఆందోళన చేయడంతో ఆసుపత్రికి డాక్టర్ రాజు, తాళం వేసి వెళ్లిపోవడం జరిగింది. ఇటీవల మళ్లీ తిరిగి శివ్వంపేట లోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లా డిప్యూటీ వైద్యాధికారి శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను డాక్టర్ సాయి సౌమ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రతిరోజూ సమయం పాటించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సృజన, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఎంఓ శ్రీనివాస్, శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సాయి సౌమ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మిషన్ 95లో భాగంగా ఉచిత రక్త పరీక్షలు

చట్టం నవీపేట్ : వై ఆర్ జి క్యారీ సిఎల్ డబ్ల్యూ స్టేట్ మేనేజర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామంలో మిషన్ 95 లో భాగంగా బుధవారం ఉచిత రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ వడ్డే రవి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉచిత రక్త పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా అభంగపట్నం గ్రామంలో 24 మందికి ఉచిత హెచ్ఐవి రక్త పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉచిత రక్త పరీక్షల ద్వారా రిస్కును తగ్గించే అవకాశాలు ఉంటాయని గ్రామంలో ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ ఉచిత రక్త పరీక్షలు రోజుకు ఒక గ్రామం చొప్పున ఎంచుకొని ప్రతి గ్రామంలో ఉచిత రక్త పరీక్షలను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి క్యారీ సిఎల్ డబ్ల్యూ నిజామాబాద్ డిఆర్పి గర్దాస్ సుధాకర్, డిఆర్పి సుధాకర్, ఎం ఎల్ హెచ్ పి సాయిరాం, ఏఎన్ఎం సుల్తానా బేగం, ఆశా వర్కర్ సుమలత మరియు నర్సింగ్ వర్కర్ రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుకు సహకారంగా తెలంగాణ ప్రభుత్వ ఉచిత అద్దాల పంపిణీ

- కుంట హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత అద్దాల పంపిణీ
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా పంపిణీ

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: షాద్‌నగర్ కుంటబడి ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత అద్దాలను షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వ విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, కంటి చూపు లోపం ఉన్న విద్యార్థులు చదువులో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఉచిత అద్దాలను అందించారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ...గత నెలలో ఆర్‌బిఎస్‌కే టీములు అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు నిర్వహించాయి. పరీక్షల అనంతరం ఆప్తాల్మిక్ డాక్టర్లు కంటి చూపు లోపాలను గుర్తించి, అవసరమైన వివరాలను తెలంగాణ ప్రభుత్వానికి నివేదించాయి. దాని ఫలితంగా ప్రభుత్వం ఈ ఉచిత అద్దాలను అందజేస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు కంటి చూపు సమస్యల కారణంగా చదువులో వెనుకపడకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ ఉచిత అద్దాలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి, ఆర్‌బిఎస్‌కే వైద్యులు రాగిణి, విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జై శ్రీనివాసులు, ఎంపీహెచ్ఈఓలు శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, ఆర్‌బిఎస్‌కే టీం సభ్యులు లోకనాథ్, అన్నపూర్ణ, జ్యోతి, సునీత పాల్గొన్నారు.అలాగే, కుంట హైస్కూల్ హెడ్ మాస్టర్ భాగ్యమ్మ, ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, శ్రీనివాసులు, వెంకటయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

బీసీ రిజర్వేషన్ ఆమోదం...

- ఎస్సీ రిజర్వేషన్ అమలు పై సంబరాలు

చట్టం, భైసా : భైంసా పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ కృషి వల్లనే ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. టపకాయలతో విజయోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్, రామచంద్ర రెడ్డి, లాల్ షాహిద్, శ్రీనివాస్, ఓం ప్రకాష్, సాహెబ్ రావు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్"

- విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

చట్టం రామగుండం కమిషనరేట్: రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మనమందరం ఒక కుటుంబం అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలాంటి భయాలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

- ఒత్తిడి నీ అధిగామించి పరీక్షలకు సిద్ధం కావాలి - డీసీపీ కరుణాకర్
- యువతకి వాలీబాల్ కిట్స్ పంపిణి

చట్టం రామగుండం కమిషనరేట్: "పోలీసులుమీకోసం" లో భాగంగా ఓదెల మండలంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ హాజరై విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడ్డడం జరిగింది. పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి కర్ణాకర్,పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ చేతుల మీదుగా అందజేశారు.ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన వీడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డిసిపి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు.. ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారు,వారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు. కనగర్తి, ఓదెల, పోత్కపల్లి మండలాలకు చెందిన యువతకి వాలీబాల్ కిట్స్ అందజేయడం జరిగింది. డిసిపి,ఏసిపి , ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ,సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ,, హరి ప్రసాద్ జిహెచ్ఎ

కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా

- చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి?
- అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా?.....
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య

చట్టం వికారాబాద్ ప్రతినిధి : 2025 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 40,231, 61, 80 కోట్ల రూ. లతో ఎస్సీ ఎస్ డి ఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామాన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని 2024 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. కాగితాల్లో అంకెలుపెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయని నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలని చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు. దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలన్నారు.202021లో 16,534 కోట్లు కేటాయించగా 11884 కోట్లు ఖర్చు చేశారని, 202122లో 21,306 కోట్లు కేటాయించగా 17085 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని 2022 23 బడ్జెట్లో 33,937 కోట్లు కేటాయించగా 15440 కోట్లు ఖర్చు చేశారని 202324 బడ్జెట్లో 36,750 కోట్లు కేటాయించగా 14,648 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని 202425 బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించగా 9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసి సుమారు 70% నిధులు ఖర్చు చేయలేదని చెప్పారు.70% బడ్జెట్ ఖర్చు చేయకుండా దళితుల అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి

నేటి వరకు పెండింగ్లో ఉండటం విచారకరమన్నారు. గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు. దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం అందించడం లేదన్నారు. పునరావాసం కల్పించడం లేదని చెప్పారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు. సబ్ ప్లాన్ నిధులలో జవాబు దారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

లింగాయత్లను ఓబీసీలో చేర్చండి: ఎంపీ సురేష్

చట్టం బిచ్కుంద; లింగాయత్లను ఓబీసీలో చేర్చాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం లోక్ సభలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. సందర్భంగా లింగాయత్ సమాజం సభ్యులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్కు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. లింగాయత్లను ఓబీసీలో చేర్చే వరకు తాను పోరాటం చేస్తానని మీడియాతో తెలిపారు.

స్థానిక పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ కేసు నమోదు

చట్టం, రామకృష్ణాపూర్: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణానికి చెందిన ఓ వ్యక్తి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి 56 వేల రూపాయలను పోగొట్టుకున్నానని మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే ఫిర్యాదారుడు రైల్వే టికెట్ బుక్ చేసుకున్నాడని, ఆ టికెట్స్ కన్ఫర్మేషన్ కాకపోవడంతో టికెట్స్ క్యాన్సిలేషన్ కోసం గూగుల్ వెబ్ సైట్లో రైల్వే కస్టమర్ కేర్ నెంబర్ కోసం వెతకగా ఒక నంబర్ కనిపించడంతో అదే నిజమైన నెంబర్ అని నమ్మి వారికి కాల్ చేయడంతో సైబర్ నేరగాళ్లు ఒక అప్ తన వాట్సాప్ నంబర్ కి పంపిస్తున్నామని అది ఇన్స్టాల్ చేసుకోని ఫోన్ పే ద్వారా బ్యాంక్ బ్యాలెన్స్ చేసుకోవలని తెలపడంతో బాలన్స్ చెక్ చేసుకున్న వెంటనే తన అకౌంట్లో నుండి 56 వేల రూపాయలు సైబర్ నేరగాళ్ల అకౌంట్ కు బదిలీ అయ్యాయని, దింతో వారి చేతిలో మోసపోయానని తెలుసుకొని బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా అయన పత్రికా ప్రకటనలో పేర్కొంటూ సైబర్ నేరాగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటర్నెట్లో కస్టమర్ కేర్ నెంబర్ వెతికేటప్పుడు సంబంధిత వెబ్ సైట్, కస్టమర్ కేర్ నెంబర్ నకిలీదా లేదా సరియైనదా అని క్రాస్ చెక్ చేసుకొని వారిని సంప్రదించాలని స్థానిక ఎస్సై సూచించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద ఘర్షణ!



చట్టం కామారెడ్డి ప్రతినిధి; ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇటీవల అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించగా మిగతాసుమారు 40 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఖాళీగా ఉండటంతో కొందరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వేసిన తాళాలను పగలగొట్టి అక్రమంగా చొరబడి అకర్మించుకున్నారు. ఒకరికి పై ఒకరు ఘర్షణకు పాల్పడినట్టు సమాచారం. అధికారులు అటువైపు నిఘ పెట్టకపోవడంతోనే ఎవరు పడితే వారు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లోకి వెళుతున్నారని అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లకు భద్రత కల్పించాలని స్థానికులు కోరుతున్నారు

సీఈఓ ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి...

చట్టం కామారెడ్డి ప్రతినిధి ; కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం పద్మాజివాడి సింగిల్ విండో సీఈఓ కు రోడ్డు ప్రమాదం జరగింది విషయంతెలుసుకున్న ఉమ్మడి సదాశివ నగర్ మండల్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు బుధవారం బాధితులను పరామర్శించారు. ప్రమాదాన్ని కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు విధి నిర్వహణలో భాగంగా సింగిల్ విండో సీఈవో దేవేందర్ తో పాటు సిబ్బంది కి గాయాలు అయ్యాయి రుణాల వసూలు కోసం ఆయా గ్రామాల్లో పర్యటిస్తుండగా వాహనం ముందు టైరు పగిలి ప్రమాదానికి గురి అయినట్లు వారు తెలిపారు .ఈ ప్రమాదంలో సీఈఓ తో పాటు సిబ్బంది భరత్, బలవంతరావు గాయాలయ్యాయి వారికి మెరుగైన వైద్యం అందించాలని సింగిల్ విండో చైర్మన్ గంగాధర్ ను సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో భూంపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ రైతు నాయకుడు గంగాధర్ నడిపి సాయిరెడ్డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

మామిడి తోటలో వేసవిలో జాగ్రత్తలు

చట్టం వికారాబాద్ ప్రతినిధి : తెలంగాణలో వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం వలన మామిడి తోటల యజమానులు వారి తోటలలో డ్రిప్పు పైపుల సహాయంతో ఒక్కో చెట్టుకి 6 నుంచి 8 డ్రిపర్లను ఉపయోగించి రోజుకి 3 గంటల పాటు నీళ్ళను విడిచిపెట్టాలని, నీటి పారుదల ఉదయం ఒక గంటన్నర తిరిగి సాయంత్రం ఒక గంటన్నర ఇచ్చినట్లయితే మట్టిలో తేమశాతం నిలకడగా ఉండి చెట్లు వేసవిలో ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. డ్రిప్పర్లను చెట్టు కాండానికి 1.5 మీటర్ల దూరంలో అమర్చాలి.పది సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉన్న మామిడి చెట్లకి 500 గ్రాముల యూరియా మరియు 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అందించటం వలన మామిడి కాయలు బాగా వస్తాయి.ఫిప్రోనేల్ 2ఎంఎల్ ని ఒక లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయడం వలన తామర పురుగుల బెడద నుంచి మామిడి పంటను కాపాడుకోవచ్చు. తేనె మంచు పురుగు నివారణ కొరకు బ్రొఫెజిన్ 1.5 మిలీ. 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయవచ్చు. మామిడి పిందె నుండి నిమ్మకాయ సైజులో ఉన్నపుడు planofix 1 మీ లీ 4.5 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల కాత రాలడం నివారించవచ్చునని అన్నారు.

పట్టణ అభివృద్ధికి కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించండి

- జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష

చట్టం, నిర్మల్ ప్రతినిధి : పట్టణాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైనా నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. మున్సిపాలిటీల వారిగా కేటాయించిన నిధులు, చేపట్టిన పనులు, ఖర్చు చేసిన నిధులు, అందుబాటులో ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత వానాకాలం వరదల వల్ల నష్టపోయిన మౌలిక సదుపాయాలకు మరమ్మత్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, తదితర భవంతుల విద్యుత్ బిల్లులు సమయానికి చెల్లించాలన్నారు. అధికారులంతా ఆదాయ సృష్టిపై దృష్టి సాధించాలన్నారు. మున్సిపాలిటీల పరిధిలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేయాలన్నారు. సుందరీకరణ పనులను చేపట్టి ప్రజలను పార్కులకు వచ్చే విధంగా ఆకర్షించాలన్నారు. పార్కుల్లో పచ్చదనం పెంపొందించలన్నారు. గేట్లు, గోడలకు పెయింటింగ్ వేసి, మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ వాసులను భాగస్వామ్యం చేస్తూ, పార్కులకు అసోసియేషన్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించి వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

చట్టం భూపాలపల్లి ప్రతినిధి :: రాష్ట్ర శాసనసభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు బీసీలను నిరాశపరిచిందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. రూ. 3లక్షల 4 వేల 965 కోట్ల బడ్జెట్లో 56 శాతానికి పైగా ఉన్న బీసీల సంక్షేమానికి కేవలం రూ.11, 405 కోట్లు మాత్రమే ప్రతిపాదించడం అన్యాయమన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో, విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లులు శాసనసభలో చేసి బీసీల విశ్వాసాన్ని చూరగొని అభినందనలు అందుకున్న ప్రభుత్వం బడ్జెట్లో తగిన విధంగా నిధులు కేటాయిస్తుందని ఆశించడం జరిగిందన్నారు. కామారెడ్డి డెకరేషన్ లో బీసీలకు సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు కేటాయించి బీసీల సంక్షేమానికి కృషి చేస్తామని వాగ్దానం చేసినారని, కానీ గత సంవత్సర బడ్జెట్ లో రూ. 9,200కోట్లు మాత్రమే కేటాయించారని ఈ సంవత్సర బడ్జెట్ లోనైనా గతంలోని రూ.10,800కోట్లు, ఈ సంవత్సరం బడ్జెట్ లోరూ. 20,000 కోట్లు మొత్తంగా రూ.30,800 కోట్లుకేటాయించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తే పట్టించుకోక పోవడం శోచనీయంగా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం బడ్జెట్ ప్రతిపాదన సవరించి బిసీ సంక్షేమానికి నిధులను పెంచాలన్నారు. రాష్ట్రంలోని చేతి వృత్తిదారులకు కూడా బడ్జెట్లోతగిన విధంగా నిధులు ప్రతిపాదించలేదన్నారు.చేనేత, గీత,మత్స్య,రజక, క్షౌర,గొర్రెల పెంపకం దారుల, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి మొదలైన వారికి తగిన విధంగా బడ్జెట్ లోకేటాయింపులుపెంచాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీసీ బిల్లు ఆమోదానికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- 42% రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడం హర్షణీయం.
- బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనుపాటి ప్రదీప్ కుమార్.

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ సముదాయాలకు విద్యా, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు బీసీ మహాసభ నాయకులు స్వాగతం తెలిపారు. ఈ తీర్మానం రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధం చేయబడింది. బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యూసెట్ శ్రీనివాస్, యువత విభాగం అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ మరియు ఇతర నాయకులు ఈ నిర్ణయాన్ని ప్రశంసించారు.బీసీలకు రిజర్వేషన్లు అందించాలనే డిమాండ్ 1950లో కాకా కాలేల్కర్ కమిషన్ నుండి మొదలుకొని బీపీ మండల్ కమిషన్ వరకు సిఫార్సులు చేయబడినప్పటికీ, ఇంతవరకు ఏ ప్రభుత్వం ఈ విషయంలో ముందుకు రాలేదని బీసీ మహాసభ నాయకులు విమర్శించారు. వారు రాజకీయ రిజర్వేషన్ల వాటాను నిర్ణయించాలని కోరుతూ, బీసీలు దశాబ్దాలుగా నిరంతర పోరాటాలు చేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఈ తీర్మానాన్ని చట్టబద్ధం చేసినందుకు బీసీ మహాసభ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం బీసీలకు విద్యా, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అందించడానికి దారితీస్తుంది. ఈ ప్రక్రియలో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ముఖ్య పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు.బీసీ మహాసభ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర నాయకత్వం కూడా ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ తీర్మానానికి ఆమోద ముద్ర వేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కటికే కృష్ణజి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, యువత విభాగం ఉపాధ్యక్షులు మంగ అశోక్, పద్మ కృష్ణయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీసీల హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటాలను గుర్తుచేసుకుని, వారి డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని నాయకులు డిమాండ్ చేశారు.

18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

చట్టం వికారాబాద్ ప్రతినిధి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లుగా నమోదు, మార్పులు చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల సమర్పన తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో ఓటు ప్రాముఖ్యతను కలిగి ఉండేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మీసేవ, ఆన్ లైన్ , హెల్ప్ లైన్, మొబైల్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారం 7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అదేవిధంగా ఫారం 8 ద్వారా ఓటరు బదిలీ, పోలింగ్ కేంద్రం బదిలీ, కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడం, ఓటరు ఐడీలో మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. బూతు స్థాయి ఏజెంట్ల నియామకం వారం రోజుల్లోగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. జాబితాలను పోలింగ్ కేంద్రం వారిగా బిఎల్ఏ ల మొబైల్ నంబర్ తో సహా తహసిల్దార్లకు లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జిల్లా పార్టీల అధ్యక్షుల సంతకాలతో సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ డిప్యూటీ తహసిల్దార్ ఉష్యా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్య రంగానికి 30%నిధులు కేటాయించాలి

- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

చట్టం, షాద్ నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 20252026 సంవత్సర బడ్జెట్ లో మొత్తం ₹3,04,965 కోట్లు కేటాయించగా, విద్య రంగానికి కేవలం ₹23,108 కోట్లు (7.57%) మాత్రమే కేటాయించడాన్ని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండించింది. విద్యారంగానికి తగినంత నిధులు కేటాయించకపోవడం విద్యార్థి లోకానికి త్రివ అన్యాయమని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ మాటను మర్చిపోయిందని ఆకాష్ నాయక్ విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు వసతి గృహాల సౌకర్యాల లోపం వంటి సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోవడంలేదని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రాముఖ్యత ఇవ్వకపోవడం గమనార్హం అని పేర్కొంటూ, రాష్ట్రంలో 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనమని ఆకాష్ నాయక్ విమర్శించారు. విద్యా సమస్యల పరిష్కారానికి తక్షణమే ప్రత్యేక మంత్రిని నియమించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఏఐఎస్ఎఫ్ హెచ్చరించింది. విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం...

చట్టం కామారెడ్డి ప్రతినిధి ; మాచారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గజ్యానాయక్ తండా లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నికల హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో దశాబ్దాల బీసీల కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కింది. కుల గణన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు శాసనసభ లో ఆమోదం జరిగింది. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి అఖిల పక్షానికి నాయకత్వం వహించే బాధ్యత ను సీఎం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, మాచారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బద్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, సంతోష్, లక్ష్మణ్, బన్సీలాల్, రోషన్, హుస్సేన్, సాదిక్, దేవేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, జగన్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో దోపిడీకి ప్రయత్నించిన వ్యక్తిని పట్టుకొని కొట్టిన గ్రామస్తులు...చనిపోయిన నిందితుడు

చట్టం కామారెడ్డి ప్రతినిధి ; సదాశివనగర్ మండలం ఉత్తునూర్ హనుమాన్ ఆలయంలో మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్ (25) ఆలయంలో దొంగతనానికి ప్రయత్నిస్తుండగా, గమనించిన గ్రామస్థులు అతన్ని పట్టుకుని చితకబాదారు.తీవ్ర గాయాలపాలైన శ్రీకాంత్ ను పోలీసులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల పై ఫిర్యాదు చేస్తే పట్టించుకోని అధికారులు

(చట్టం ప్రతినిధి కామారెడ్డి) మాచారెడ్డి మండల కేంద్రం లోని ప్రైవేట్ స్కూల్స్ రేకుల షెడ్ లో కొనసాగుతుండడంతో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు కు మాజీ ఎంపీటీసీ రావుల వినోద ప్రభాకర్ ఫోన్ ద్వారా మండలంలోని కొన్ని పాఠశాలలు రేకుల షెడ్డులో కొనసాగుతున్నాయని, ఈ వేసవిలో విద్యార్థులకు వేడి తగులుతుందని ఫిర్యాదు చేస్తే నడుస్తే నడుస్తాయి మీరేం చేసుకుంటారో చేసుకోండి అని సమాధానమిచ్చాడని ఆమె పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి దేవేందర్ రావు కు తెలుపగా ఆయ

జిల్లా ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత పత్రాలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : జిల్లా ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ రావడంపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ లభించిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలి.బి, లక్ష్మణచందా మండలం మల్లాపూర్, ముధోల్ మండలం తరోడ, బాసర మండలంలోని కౌట నాలుగు ఆరోగ్య కేంద్రాలకు ఈ జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్లు లభించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి బృందం అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, పలు నాణ్యత ప్రమాణాలను బేరీజువేసి ఉత్తమ నాణ్యత ప్రమాణాలు గల ఆరోగ్య కేంద్రాలుగా గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తమ పనితీరు కనబరిచి భవిష్యత్తులో మరిన్ని ప్రోత్సాహకాలు, అవార్డులు అందుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్

చట్టం, నిర్మల్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలో చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) లో మున్సిపల్ అధికారులు బుధవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రజలకు కలెక్టర్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో బస్టాండ్, ప్రధాన కూడళ్ళు, మార్కెట్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలంతా చలివేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎండలు విపరీతంగా ఉన్నాయని, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ తహసిల్దార్ రాజు, మున్సిపల్ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నబహు సాటే విగ్రహ నిర్మాణం బాధ్యత అప్పగింత

చట్టం, భైంసా : భైంసా పట్టణం లో ఉన్నటువంటి అన్నబహుసాటే విగ్రహ నిర్మాణము గత సంవత్సరం నుంచి పెండింగ్లో ఉంది త్వరగా సాటే విగ్రహ నిర్మాణం పూర్తి చేసుకోవడానికి ఆగస్టు 1న భైంసా పట్నంలో అన్నబాహు సాటే జయంతి రోజు విగ్రహ ప్రతిష్టాపన చేసుకోవడానికి పూర్తి బాధ్యతలను మాజీ ZPTC తనూర్ ఉత్తం భలేరావుకి అప్పగించారు. అన్నబహుసాటే విగ్రహానికి 10 లక్షల రూపాయలు అవసరం కాగా త్వరగా దాతలు నుండి ఆ డబ్బులను సేకరించి భైంసా పట్నంలో అన్నబహుసాటే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాదిగ సమాజం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నబహు సాటే నాయకులు విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, మాదిగ సమాజం మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ అందరూ కలిసి ఈ విగ్రహ నిర్మాణం బాధ్యతలను మాజీ జెడ్పిటిసి బాలేరావుకి అప్ప చేయడం జరిగింది.

కార్మిక, ఉద్యోగులకు నిరాశ పరచిన రాష్ట్ర బడ్జెట్ – సిఐటియు తీవ్ర అసంతృప్తి

- మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.
- కార్మికులపై మొండి వైఖరి ప్రదర్శిస్తే ఆందోళనకు సిద్ధంగా ఉండాలి.
- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్. రాజు

చట్టం షాద్ నగర్ ప్రతినిధి: తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి రూ.3,04,965 కోట్లతో 202526 రాష్ట్ర బడ్జెట్ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అయితే కార్మికులు, ఉద్యోగుల వేతనాలు, సంక్షేమంపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్. రాజు తీవ్రంగా విమర్శించారు. కార్మిక శాఖకు కేవలం రూ.900 కోట్లు కేటాయించడం, అంగన్వాడీ, ఆశా, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతన పెంపు, రెగ్యులరైజేషన్పై స్పష్టత లేకపోవడం తీవ్ర అసంతృప్తికి కారణమని పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాలు, డీఏ బకాయిలు, రెండవ పీఆర్సీ అమలుపై ప్రభుత్వం మౌనం పాటించిందని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న కార్మిక సంక్షేమ హామీలను విస్మరించారని, తక్షణమే కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని సిఐటియు పిలుపునిచ్చింది.

సామాజిక తెలంగాణ మా ధ్యేయం: కాంగ్రెస్ పార్టీ నాయకులు

చట్టం రామగుండం : పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజవర్గం గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, రాహుల్ గాంధీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ టపాకాయలు కాల్చి సీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని నిన్న అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు బీసీ వర్గాల గొంతుక రాజ్ ఠాగూర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. దశాబ్దాల కాలంగా ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకమని, మిగతా వర్గాలకు కూడా న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తదని ప్రతి ఒక్క వర్గానికి బహుజన అందరికి అండగా కాంగ్రెస్ పార్టీ నిరుస్తుందని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా దృశ్య సారించి అసెంబ్లీ లో తీర్మానించిన బిల్లులను పార్లమెంటులో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. బలహీనవర్గాలకు అండగా అనునిత్యం నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఒక్కొక్క హామీని నెరవేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి శాసనసభ్యులకు పార్టీ నాయకత్వానికి బీసీ వర్గాల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

చట్టం కామారెడ్డి ప్రతినిధి ; ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి కామారెడ్డి మున్సిపల్ వద్ద బుధవారం పాలాభిషేకం చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు సత్తిగారిలక్ష్మి, నాయకులు భూపతి, సాయిలు, రాజనర్సయ్య, శైలేష్, రాజు, శివ, సాయిలు, బట్ట రమేష్ పాల్గొన్నారు

అభివృద్ధి చేసి చూపించండి...ఎమ్మెల్యేను అనే స్థాయి దినేష్‌కు లేదు : మండల అధ్యక్షులు నవీన్

చట్టం ఇందల్వాయి : రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని అనే స్థాయి ఎవరికీ లేదని కిసాన్ కేత్ అధ్యక్షులు ఎల్ఐసి గంగాధర్ అన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వృత్తిని వదిలిపెట్టి ప్రజల సేవ చేయడానికి వచ్చిన వ్యక్తిని నిలదీయడం కరెక్ట్ కాదని రూరల్ ఎమ్మెల్యేలు అనే స్థాయి దినేష్ కు లేదని, అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ఎమ్మెల్యేను అనే స్థాయి బిజెపి కార్యకర్తలకు లేదని అన్నారు. పసుపు బోర్డు మేము తెస్తున్నామని చెప్పి అది మాటలకే పరిమితం అయిపోయింది పసుపు రేటు ఎందుకు పెంచలేదని గంగన్న అన్నారు. మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పైన సుదీర్ఘంగా ఆలోచించి అసెంబ్లీలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ బిల్లును ఆమోదం తెలపడం పట్ల మాల, మాదిగలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుక్షణం తపిస్తున్నారని, వారి సంక్షేమం కోసం ఆలోచిస్తూ వారి అభివృద్ధి ధ్యేయంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదానికి సహకరించిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు నిజామాబాద్ రూరల్ స్థానిక ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం వారి ఎదుగుదల కొరకు ఆలోచించలేదని గత ప్రభుత్వం పది సంవత్సరాలు పని చేసిన వారి కొరకు ఎస్సీ వర్గీకరణ కొరకు మాట కూడా తీయలేదని నవీన్ గుర్తు చేశారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పైన తప్పుడు ఆరోపణలు మానుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ సీట్లు గెలవగానే తాము ఏదో సాధించినట్లుగా విర్రవీగుతున్నారు. కేంద్రం బిజెపి పార్టీ కేంద్రం నుండి ఎందుకు నిధులు తీసుకురావట్లేదని, అభివృద్ధికి ఎందుకు అడ్డుపడుతున్నారని నవీన్ గౌడ్ అన్నారు. మీ సత్తా ఏందో అభివృద్ధికి సహకరించండి గ్రామాలను అభివృద్ధిపరచండి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా బీసీ సామాజిక వర్గాల అన్ని వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే కలలు సాకారం చేసే పార్టీ అన్నారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆరు గ్యారంటీలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినప్పటికీ నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమోచితంగా డబ్బులను సమకూర్చుకుంటూ ఒక్కొక్కటిగా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎల్ఐసి గంగాధర్, జంగిల్ లక్ష్మి, సహేందర్, నరేష్, తుమ్మల గంగారాం, తుమ్మల గంగరాజు, చంటి సాయిలు, బోర్వేల్ రాజేందర్, గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ కృషికి తగిన ఫలితం

- రైతుల కల సాకారం...లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్‌కు రూ.266.65 కోట్ల అనుమతి
- హర్షం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన కోఆర్డినేటర్ పి. రఘు నాయక్

చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: హైదరాబాద్, మార్చి 19: లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.266.65 కోట్లు మంజూరు చేయడంపై షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన కోఆర్డినేటర్ పి. రఘు నాయక్ హర్షం వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్టు పరిధిలోని బునాదిగాని కాలువ పునరుద్ధరణ పనులకు ఈ నిధులను మంజూరు చేయడం రైతులకు గొప్ప ఊరటగా మారుతుందని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి మేరకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అంగీకారం తెలిపారని తెలిపారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి కొరత నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, సాగు నీటి ప్రాజెక్టులు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న చిత్తశుద్ధి అభినందనీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను మోసం చేసినట్లు ఆరోపిస్తూ, నయా పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలోనే పాలనాపరమైన అనుమతులను మంజూరు చేయడం శుభ సూచకమని అన్నారు. నీటి పారుదల శాఖకు ప్రస్తుత బడ్జెట్‌లో ₹23,373 కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ, ఈ నిర్ణయం రైతులకు అనుకూలంగా ఉంటుందని షాద్ నగర్ నాయకులు పేర్కొన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ద్వారా శాశ్వత సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని గిరిజన కోఆర్డినేటర్ పి. రఘు నాయక్ అన్నారు.

ఆత్మవిశ్వాసంతో అద్భుత ఫలితాలు..

- జిల్లా కలెక్టర్..

చట్టం కామారెడ్డి ప్రతినిధి ; దివ్యాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతోఉంటే జీవితంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సమగ్ర శిక్ష, భారతీయ దివ్యాంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో. జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దివ్యాంగులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ..వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 2014 లో ఒక దివ్యాంగా విద్యార్థి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్ గా నిల్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లాలో గుర్తించబడిన 207 మంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి సహిత విద్య కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగ వేందర్, కృష్ణ చైతన్య, వేణుగోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీపతి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, సహిత విద్య రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

దళితులు, అణగారిన వర్గాలకు భరోసనిచ్చే బడ్జెట్

- చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు.బండి సుదర్శన్ గౌడ్

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : అసెంబ్లీలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా ఉందని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ అన్నారు. బుధవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సుదర్శన్ గౌడ్ మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందని, బీఆర్ఎస్ పాలకుల విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరింపజేసే దిశగా బడ్జెట్ను రూపొందించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని, ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ పేరుతో 2050 పాలసీ లక్ష్యాలకు అనుగుణంగా పథకాలు రూపొందించిన ఈ బడ్జెట్ అన్ని వర్గాల కలలను సాకారం చేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ. 24,439 కోట్లు, రైతు భరోసాకు రూ.18వేల కోట్లు కేటాయించడంతో రైతులకు ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. సాగునీటి రంగానికి రూ. 23,373 కోట్లు కేటాయింపులు చేయడం శుభపరిణామని వ్యాఖ్యానించారు. విద్యా, వైద్యంతో పాటు సబ్బండ వర్ణాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. మూలధన వ్యయాన్ని రూ.36,504 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు పెరుగుతాయని, ప్రణాళికాబద్ధంగా రూపొందించిన ఈ బడ్జెట్‌లో సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా చేసిన కేటాయింపులు ప్రజా ప్రభుత్వ విధానాన్ని వెల్లడించాయని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలుకు బడ్జెట్ లో తగిన కేటాయింపులు జరుపడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని సుదర్శన్ గౌడ్ అన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఈరోజు శుక్రవారం మండల కేంద్రంలోని ఫాతిమా, జమా మజీదులలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పట్టా పొందిన సిలువేరి గట్టయ్య

- సన్మానించిన బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

చట్టం రామగుండం : ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కాలేజీలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పెద్దపల్లి జిల్లా, రామగుండం, జ్యోతినగర్ పట్టణానికి చెందిన సిలివేరి గట్టయ్య (గణేష్) లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ లో PHD చేసి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బిజెపి నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..... సిలివేరి గట్టయ్య (గణేష్) లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ లో PHD చేసి డాక్టరేట్ పట్టా పొందడం గర్వకారణంగా భావిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు క్యాతం వెంకటరమణ, తోట కుమారస్వామి, గుండెబోయిన లక్ష్మణ్, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, పల్లికొండ నర్సింగ్, సిలువేరు అంజి, దెబ్బట కమల్, గొర్రె రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నుల పంపిణీ

చట్టం రామగుండం : గోదావరిఖని లోని " జిల్లా పరిషత్ హై స్కూల్ (Girls) " అశోక్ నగర్ నందు " లివ్ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్ " అను స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ZPHS (G) స్కూల్ హెడ్ మాస్టర్ జింకా మల్లేశం విద్యార్థులను ఉద్దేశించి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలోని వెళ్లాలని, సామాజికంగా ఇతరులకు సహాయం చెయ్యడం నేర్చుకోవాలని విద్యార్థులకు చెప్పి ప్రోత్సాహించారు. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు " కాసిపేట స్వామిదాస్ " విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు మంచిగా చదివి పరీక్షలు రాసి స్కూల్ కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం, NGO అధ్యక్షులు కాసిపేట స్వామిదాస్, కర్రావుల తిరుపతి, కాసిపేట రిచర్డ్, మహేష్, అశోక్, కాసిపేట లింగయ్య, కాసిపేట జాన్, వినోద, శకుంతల, శీల, కాసిపేట అరుణ్ కుమార్, స్కూల్ టీచర్స్ అయిన రమ, శాస్త్రి, అరుంధతీ, PD లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

చట్టం/హనుమకొండ: హాస్టల్ లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, సౌకర్యాలు ఎలా ఉన్నాయని బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, హాస్టల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై ఏయే కళాశాలల్లో చదువుతున్నారు, ఏయే ప్రాంతాలకు చెందినవారు, కళాశాలలకు ఎలా వెళ్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం గురించి విద్యార్థులను కలెక్టర్ అడిగారు. వాటర్ సప్లై ఎలా ఉంది, ఫుడ్ కమిటీ ఉందా, కొత్త మెనూ ప్రకారం హాస్టల్ లో సదుపాయాలు అందిస్తున్నారా, ఫ్రూట్స్ ఇస్తున్నారా,

రక్తదాన శిబిరం నిర్వహణ పోస్టర్ ను ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

చట్టం/పరకాల; మార్చి 21, 2025 తేదీ శుక్రవారం రోజున గవర్నమెంట్ హాస్పిటల్ పరకాలలో, హనుమకొండ జిల్లాలో, ఉదయం. 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2:30 నిమిషాల వరకు స్వతంత్ర సమర యోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ మూడు రక్తదాన శిబిరాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య(ఐ.ఏ.ఎస్) మేడం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావిణ్య మేడం మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం " గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ " సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్స్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలంటరీల సహకారంతో మొత్తం 150 రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాము. 18 60 సంవత్సరాల వారు ఆరోగ్యంగా ఉన్న స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) 9490115105, కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108, SK ముస్తఫా 8639865411, బొట్టు కమలాకర్ 9951751796, గజ్జెల సుమన్ 9494804438, అలువల పృథ్వి 7993997791, ఉప్పరపల్లి రాజ్ కుమార్ 9032714136, మునిగాల రాంప్రసాద్ 9959966257, ఊరటి రవికుమార్ 9885795510, మోడం రాజశేఖర్ 9000363432, మండల భూపాల్ 9955004419, అల్లాడి సాయిరామ్ 8008517442 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టి.వి అశోక్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్. కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ : ఎమ్మెల్యే జీస్సార్

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ ఘనపూర్ మండలాల్లోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ. ఉమ్మడి రేగొండ మండలంలో రైతు వేదికలో, మండలంలో 38 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.12,13,500/ మరియు ఘనపూర్ గ్రామ పంచాయతీలో ఘనపూర్ మండలంలోని 20 మంది సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.5,70,000/విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

చట్టం/పరకాల; బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పరకాల బస్టాండ్ కూడలి లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తున్నదన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి,ఏ ఏం సి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోద రామ కృష్ణ, కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ రాంమ్మూర్తి, చిన్నల గౌనాడ్, నల్లబోల కృష్ణయ్య, అల్లం రఘునారాయణ, దాసరి బిక్షపతి, మడికొండ సంపత్, బండి సదానందం గౌడ్, పసుల రమేష్,మార్క రఘుపతి గౌడ్, నల్లెల అనిల్ బొమ్మ కంటి చంద్రమౌళి దుబాసి వెంకట స్వామి, అంబిరు మహేందర్, సుంకరి దిలీప్, ఎండి తాజుద్దీన్ ఎండి ఆజి బొచ్చు జెమిని, మచ్చ సుమన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల అందజేత

చట్టం రామగుండం : సింగరేణి హై స్కూల్, సేక్టర్ 2 నందు పదవ తరగతి పరిక్షలకు హాజరు అవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా హాల్ టికెట్లను అందించటం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతు మార్చి 21వ తేది పదవతరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న 59 మంది విద్యార్థులు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదివి పరిక్షలు మంచిగా రాసి స్కూల్ కు మరియు తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని మరియు ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయి కి వెల్లాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసే వారు ముంచి పౌష్టిక ఆహారం తీసుకుంటు ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా చదివి మంచిగా పరిక్షలు రాయాలని తెలిపారు. పరిక్షల సమయంలో ఏకాగ్రతతో చదువుతూ పరిక్ష వివరంగా చక్కగా వ్రాయాలని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, అధికార ప్రతినిధి దేవరకొండ కిరణ్ బాబు, ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, పాఠశాల అధ్యాపకులు స్వర్ణలత, శశికళ, శ్రీ లత, హెప్ సి భా, సుజాత, శోభా రాణి, పూర్ణ చందర్, అధ్యాపక బృందం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్ను పెన్సిల్ ప్యాడ్ స్కెల్ లు పంపిణీ చేసిన డి ఎస్పీ తిరుపతి రావు

చట్టం గంగారాం: ఈరోజు గంగారం మండలంలోని వివిధ పాఠశాలలలో పదవ తరగతి పరీక్షలు వ్రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు పరీక్షలు రాయడానికి అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్ తో పాటు రెండు పెన్నులు పెన్సిల్ మరి స్కేల్ ను ఉచితంగా అందించారు. విద్యార్థులు పరీక్షలకు మంచిగా సన్నద్ధమై ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని, విద్యను బోధించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గిరిజన ప్రాంతంలో నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తులను విద్య మాత్రమే ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రపంచ గర్వించే స్థాయిలో నిలబెడుతుందని చెప్పి విద్యార్థులందరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగారం ఎస్సై రవికుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేసుకోండి

- మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

చట్టం, లోకేశ్వరం : మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలంలో భూసార పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అతి తక్కువ ఖర్చుతో రైతులకు భూసార పరీక్షలు నిర్వహించి వారి వారి భూమిలో ఏ ఏ పదార్థాలు అనగా నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం సేంద్రియ కర్బనం పీహెచ్ ఈసీ తదితర పోషకాలు మీ భూమిలో ఏ స్థాయిలో ఉన్నాయి. ఆ భూమిలో ఏ పంటకు ఎరువులు ఎంత మోతాదులో వాడ తదితర విషయాలను కేవలం 5 నిమిషాలలోనే రైతులకు తెలిపారు. కావున ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు నిర్వహించుకొని కర్చును పూర్తిగా తగ్గించుకుని భూమిని కాపాడ వలసిందిగా యంఆంజనేయులు తెలిపారు. భూసార పరీక్ష అవసరం అయిన వారు ఈ క్రింది నంబర్కు ఫోన్ చేసి 9912267973 రిజిష్టర్.. చేసుకోగలరని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి వార్షికోత్సవంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు

చట్టం కోరుట్ల : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలోని జరుగుతున్న శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి వారి సప్తమ వార్షికోత్సవంలో పాల్గొని సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న కాంగ్రెస్ టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, మేట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ కూన గోవర్ధన్, వారితోపాటు ఏఎంసీ డైరెక్టర్ మనాల లింగారెడ్డి, పిడుగు రాజేందర్ రెడ్డి, వెంకటగిరి, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు సీతారామాంజనేయ స్వామి పూజారులు భక్తులు స్వాములు ప్రజలు తదితరులు ఉన్నారు.w

వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం

చట్టం, నిర్మల్ ప్రతినిధి : వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ సందర్భంగా సెషన్ జడ్జి సెక్రటరీ జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ రాధిక నేతృత్వంలో స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో. పాఠశాల లీగల్ వాలంటరీస్ అయినటువంటి పెన్షనర్లతో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ అఖిలభారత రాష్ట్ర పెన్షన్ల సమైక్య జాతీయ కార్యదర్శి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న దాదాపు 25 మంది పారా లీగల్ వాలంటీర్ అయినటువంటి పెన్షనర్లు. ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా పారా లీగల్ వాలంటీర్స్ చేస్తున్నటువంటి సామాజిక సేవలు. చాలా ఉన్నతమైనవని సీనియర్ సివిల్ Judge రాధిక తెలిపారు. ఇక ముందు కూడా ఇలాంటి ఉత్సాహంతో సామాజిక స్పృహ ముందుకు వెళ్లాలని వారు కోరడం జరిగినది.

హామీల ఎగవేతల బడ్జెట్ కాంగ్రెస్ బడ్జెట్

- పేదల సంక్షేమాన్ని పాతరేసే బడ్జెట్
- రైతులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే బడ్జెట్
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

చట్టం, నిర్మల్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ డొల్ల బడ్జెట్, హామీల ఎగవేతల బడ్జెట్ అని బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా పేద, బడుగు అణగారిన వర్గాల ప్రజల సంక్షేమాన్ని పాతరేసే బడ్జెట్ అని అన్నారు. ప్రణాళిక వ్యయం 36000 కోట్లతో రాష్ట్ర అభివృద్ధి, ఇచ్చిన హామీలు ఎలా నెరవేరుస్తారో చెప్పాలని, పేద ప్రజలను ఎలా ఆదుకుంటారో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే మితిమీరిన అప్పులు చేసారు. కానీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చే దిశగా బడ్జెట్ కేటాయించక పోవడం పట్ల మండిపడ్డారు. మహిళలకు ప్రతీ నెల ఇస్తామన్న 2500 రూ.ల కు బడ్జెట్ లో కేటాయించకపోవడం, యావత్ తెలంగాణ రాష్ట్ర మహిళలను మోసం చేస్తున్నట్లే అని దుయ్యబట్టారు. ఒకటి కాదు రెండు కాదు 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీకి బడ్జెట్ లో సంపూర్ణంగా నిధులు కేటాయించక పోవడం కాంగ్రెస్ ప్రభుత్వ డొల్ల తనానికి నిదర్శనం అని అన్నారు. బడ్జెట్ లో ఎక్కడ కొత్త ప్రాజెక్టు ల అంశం లేకపోవడం, కొత్త పెన్షన్ లు, రైతు భీమా ఇలా అనేక అంశాలపై స్పష్టత లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం సరికాదన్నారు. గత బడ్జెట్ లో ప్రతీ నియోజకవర్గానికి ఇస్తామన్న 3500 ఇళ్లు, మళ్ళీ ఈ బడ్జెట్ లో కూడా అవే 3500 ఇళ్లను చూయిస్తున్నారు. మొత్తంగా ప్రతీ నియోజక వర్గానికి 7000 ఇళ్ళు ఇస్తారా అనే అంశం పై స్పష్టతనివాలని డిమాండ్ చేశారు. కేవలం వీళ్ళు మోసం చేయడానికే మోసపూరిత బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

పరకాల పోలీస్ స్టేషన్ ని సందర్శించిన ఈస్ట్ జోన్ డీసీపీ

చట్టం) పరకాల ; పరకాల పోలీస్ స్టేషన్ ని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంఖ్వర్ ఐపీఎస్ చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా పరకాల పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బంది గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది మరియు నేల వివరముల గురించి వివాస్మధ గ్రామాల గురించి పరకాల సిఐని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఏసిపి సతీశ్ బాబు, సీఐ క్రాంతి కుమార్, పరకాల & నడికూడ ఎస్సైలు రమేశ్, శివకృష్ణలు పాల్గొన్నారు.

పారదర్శక రెవిన్యూ పాలని లక్ష్యంగా పనిచేయాలి

చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి : పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా సంబంధిత తాసిల్దార్లు జవాబు దారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి పెండింగ్ ప్రజావాణి సమస్యలు, ధరణి సమస్యలు, ప్రభుత్వ భూములను పరిరక్షించుట, రికార్డ్ మేనేజ్మెంట్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు పారదర్శక రెవెన్యూ పాలన అందించాలనే లక్ష్యంతో ముందుకు పోవాలని, ధరణి స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు తీసుకుని కార్యాలయానికి వచ్చినప్పుడు సముజాయించి సమాధానం ఇస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే భావన వారిలో కలిగే విధంగా చూడాలన్నారు. ప్రతి తాసిల్దార్ ఆఫీస్ లో రికార్డులు భద్రపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు. సమయపాలన తప్పనిసరి అని తాసిల్దార్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాలను. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రజా సమస్యల లక్ష్యంగా జవాబుదారీతనంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో యూనస్ మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చట్టం/పరకాల ; హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తరగతి గదులలో విద్యాబోధన చేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో విలువలతో కూడుకొని ఉన్నదని, ఉన్నత మైనదని అన్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య అనే కూడా అన్నారు. ఒక డాక్టర్, లాయరు, పోలీస్, కలెక్టర్, రాజకీయ నాయకులు, తయారు కావాలంటే గురువు దగ్గర చదువు తీసుకోవాల్సిందే అని అన్నారు. మేము ఒకరోజు ఉపాధ్యాయులుగా పని చేయడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా ముప్పే గగన్ వాల్మీకి, ఉపాధ్యాయులుగా సురుగుల నవ్య శ్రీ, శనిగరం చరణ్, కట్ల హిమాన్షు రెడ్డి, మామిడాల విశ్వతేజ రెడ్డి, దుబ్బాకుల వశిష్ట భార్గవ, తోకల నవనీత్ రెడ్డి, గోగుల జస్వంత్ రెడ్డి, కందికట్ల హర్షిత్,సోలంకి జస్మిత, గరిడే శ్రీనిత, తాళ్లపల్లి శ్రీనిధి,పూసాల అభిజ్ఞ,తాళ్లపల్లి శరణ్య, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, మేకల సత్యపాల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

చట్టం కోరుట్ల : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలిస్టేషన్లోని సిబ్బంది పనితీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల సూపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందిస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసి టీవీలు, కెమెరాల ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, ఏమరజెన్సీ ఆపదలో డయల్ 100 వంటి వినియోగం పై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. పాతనేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారిగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఎస్పీ అశోక్ కుమార్ వెంట సబ్ ఇన్స్పెక్టర్ అనిల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

చట్టం: శంకరపట్నం : బిసి కుల గణన చట్టసభల్లో బిల్లును ప్రవేశపెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నానుతున్న బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టసభలో బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేసినందుకు కృతజ్ఞతగా పాలాభిషేకం చేశామన్నారు. దీంతో రాజకీయపరంగా బీసీలకు పదవులు లభించే అవకాశాలు ఉన్నాయని, ఎస్సీ వర్గీకరణతో ఆయా వర్గాలకు తగిన రిజర్వేషన్ ఫలాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు ఓదెల దేవరాజ్, మానకొండూరు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జహంగీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్, ఆరెపల్లి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు మూలంగూరి సదానందం, మాజీ అధ్యక్షుడు ఇస్సాముద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సెంటర్లను సందర్శించిన విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్

చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ /బాన్సువాడ : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, బుధవారం రోజు కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల పరిధిలోని పదవ తరగతి పరీక్ష ల సమయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష సెంటర్ల లో సౌకర్యాలు కల్పించాలని, కొనబాన్సువాడ బాన్సువాడ బాయ్స్ గర్ల్స్ హై స్కూల్ బొర్లం హైస్కూల్ ఐదు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్నటువంటి పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు, ఈ పరిశీలనలో, హై స్కూల్ ఇన్చార్జ్ నరహరి ఉపాధ్యాయులు మణెమ్మ మోహిన్ లతో మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఒ పత్రిక ప్రకటనలో తెలిపారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శాసనసభలో ఎస్సీ వర్గీకరణ ఆమోదంతో ఎమ్మార్పీఎస్ సంబంధ సంఘాల హర్షం

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా వెళ్లి కూడలిలో మందకృష్ణ కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

చట్టం/పరకాల; పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకుల సంబరాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా తరలి వెళ్లి బస్టాండ్ కూడలిలో మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఏక శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ విష్ణు మాదిగమడికొండ ప్రమోద్ మాదిగ దప్పు కళాకారుల సంఘం నాయకులు అనంతరం మాట్లాడుతూ 30 సంవత్సరాల మాదిగల ఆకాంక్ష నిన్నటి రోజు శాసన సభలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం ముద్ర వేయడం హర్షించదగ్గ విషయమని మాదిగల ఆకాంక్ష నెరవేరిన తరుణంలో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ మందకృష్ణ మాదిగగారికి అభినందనలు తెలియజేసిన నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో బొచ్చు చిన్ని కృష్ణ స్వేరోబొచ్చు అభినవ్ మాదిగ విద్యా సంఘం నాయకుడు పెండల మహేందర్ మాదిగ సిల్వర్ కోటి మాదిగ శనగరపు బచ్చన్ మాదిగ శనిగరపు శ్రీధర్ మాదిగ పెండల రవీందర్ మాదిగఏకు రమేష్ మాదిగ మచ్చ సురేష్ మాదిగ కోకిల రమేష్ మాదిగ కొయ్యడ అఖిల్ మాదిగ బొట్ల యాకూబ్ మాదిగ బొట్ల జాను మాదిగ కోయిల రాకేష్ మాదిగ కోయిల కిరణ్ మాదిగ చింటూ మాదిగ రమేష్ రాకేష్ మాదిగలు దప్పు కళాకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

చలువ పందిళ్ళతో భక్తులకు రక్షణ

- ఏడుపాయల నవదుర్గ ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

చట్టం, మెదక్ ప్రతినిధి : వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్లు, ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని ,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని కలెక్టర్ సంబంధిత తాసిల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తున్నారు, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు, తాసిల్దార్స్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు, చలువ పందిళ్లు నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగాలకు తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన కార్పొరేటర్ సుజాత నాయక్

- మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పించిన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

చట్టం, హైదరాబాద్: హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, ఆదివాసి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తో కలిసి బుధవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సుజాత నాయక్ వివరించారు. తనకు జరిగిన అవమానంపై పార్టీ పరంగా అండగా నిలబడాలని కోరారు. స్పందించిన మహేష్ కుమార్ గౌడ్ సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీ సీరియస్ గా ఉందని, సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని వివరించారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ.. గిరిజన మహిళను ఇలా అవమానించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సమస్యపై మీరు ఒంటరి అని అనుకోవద్దని, మేమంతా అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్పొరేటర్ సుజాత నాయక్ ఎఐసిసి సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్, సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ ని కూడా కలిశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ ,నేలపాటి రామారావు, గణేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్, ఓరుగంటి నరేష్, తొకటి కిరణ్, మహిళా నాయకురాలు పుష్పలీల, లతా గౌడ్, గౌరీ, అనసూయ, తదితరులు పాల్గొన్నారు

శాసనసభను తప్పుదోవ పట్టిస్తావా...

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

చట్టం కోరుట్ల : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి నియోజకవర్గ o పై ఏమాత్రం అవగాహన లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిన్న శాసనసభలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని శాసనసభలో మాట్లాడి సభను తప్పుదోవ పట్టించారని పోలీసులు రైతులను ఎవరిని పోలీసులు అరెస్టు చేయలేదని అరెస్టు చేస్తే వారి పేర్లు బయటపెట్టాల్సిందిగా జువ్వాడి కృష్ణారావు ఎమ్మెల్యేను నిలదీశారు కోరుట్ల నియోజకవర్గం లోని మల్లాపూర్ మండలం రేగుంటపెద్దవాగు కు మాటు విషయంలోకూడ ఎమ్మెల్యే సబను తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారుమొన్న జనవరి 22న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నరసింగ రావు భారీ చిన్న తరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రేగుంట మాటు కాలువ పునరుద్ధరణ కోసం సంబంధిత ఇరిగేషన్ అధికారులతో అంచనాలు వేయించి మంజురి కోసం ఇచ్చాడని అది మంజూరి దశలో ఉందని ఈ విషయాన్ని తెలుసుకున్న సంజయ్ దీన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా తాను మాటు కాలువ నిర్మాణానికి నిధులు తీసుకొస్తున్న అని ప్రచారం చేసుకునే దుర్బుద్ధి దాగి ఉందని జువ్వడి కృష్ణారావు అన్నారు మండలంలోని మొగిలిపేట గ్రామంలో రైతులను పోలీసులు అరెస్టు చేశారని తప్పుడు ఆరోపణలు చేశారని ఏ ఒక్క రైతును కూడా పోలీసులు అరెస్టు చేయలేదని అరెస్టు చేసి ఉంటే వారి పేర్లు బయటపెట్టాలని జువ్వాడీ కృష్ణారావు డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రిబట్టి విక్రమార్క రుణమాపీ పై చేసిన ప్రకటన ను ఎమ్మెల్యే సంజయ్ వక్రీకరించి మాట్లాడారు అని అన్నారు కోరుట్ల ప్రాంతంలో గతంలో ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యంలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే ఆ కళాశాలను హైదరాబాద్ కు తరలించి కోటాను కోట్ల డబ్బు సంపాదించుకున్నారని కల్వకుంట్ల సంజయ్ ని జువ్వాడి కృష్ణారావు విమర్శించారు తండ్రి కొడుకులు కోరుట్ల నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా అధికారం చాలా ఇస్తూ చేసిన అభివృద్ధి ఏమి లేదని కృష్ణారావు అన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

చట్టం :శంకరపట్నం : గుండెపోటుతో మృతి చెందిన తన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన భువనగిరి గోవర్ధన్(50) ఇటీవల గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న తన పదో తరగతి (1987 1988) బ్యాచ్ విద్యార్థులు బుధవారం గోవర్ధన్ కుటుంబాన్ని పరామర్శించి రూ.20,500 ల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ.. స్నేహితుడు గోవర్ధన్ ను కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు.గోవర్ధన్ కలుపుగోలుగా ఉండేవాడని అతని అకాల మరణం చాలా బాధాకరమన్నారు.

పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి...

- అమృత 2.0 లో భాగంగా 41.50 కోట్ల నిధుల మంజూరు...
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్ల-చెరువు నింపేందుకు కృషి...
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

చట్టం కోరుట్ల : కోరుట్ల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా అమృత్ 2.0 లో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీకి 41.50 కోట్లు మధ్యలో కావడం జరిగిందని దీంట్లో భాగంగా బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ పట్టణ శివారులో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పైపులైన్ ద్వారా తాళ్లచెరువు లో నీళ్ళు నింపడం కోసం ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తుందని అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే ఎండాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహత్తిని తీర్చడం కోసం అమృత్ 2.0 లో భాగంగా కోట్ల రూపాయల నీరు మంజూరు చేయడం జరిగిందని దీనిలో భాగంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ద్వారా తాళ్లచెరువును నింపడం కోసం రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందని ఇందులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా నష్టం జరిగితే ప్రభుత్వం ద్వారా అందజేసేలా కృషి కృషి చేస్తానన్నారు కావున రైతులు సహకరించాలని కోరారు. అలాగే రాబోయే ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణంలో గల 33 వార్డులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రత్యేక నిధుల ద్వారా 33 బోర్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని త్వరలోనే వేసేలా కృషి చేస్తామన్నారు. అలాగే తాళ్లచెరువు కంచేరకుంట మద్దుల చెరువులలో త్వరలోనే పూడిక తీయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్డీవో జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ 2.0 లో భాగంగా చేపట్టబోయే పైపుల నిర్మాణం ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని అంతే కాకుండా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే పనులు ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం కమిషనర్ రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ 2.0 లో భాగంగా ప్రభుత్వం ద్వారా 41.50 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని ఈ నిధుల ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్లచెరువును నింపి తద్వారా ఫిల్టర్ బెడ్ ద్వారా పట్టణ ప్రజలకు మంచినీరు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మున్సిపల్ డిఈ, ఏఈ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ, ఏఈ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, నాయకులు అన్నం అనిల్, మచ్చ కవిత, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, పుప్పాల ప్రభాకర్, శీలం వేణుగోపాల్, సంఘ లింగం జిందం లక్ష్మీ నారాయణ, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, శోగ్రాభి సదుల వెంకటస్వామి, చిట్యాల లక్ష్మీనారాయణ, రియాజ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

మానవుల ఆత్మీయ నేస్తాలు ఊర పిచ్చుకలు

కిల కిల రావాలతో ఉదయము మనలను పలకరించే నేస్తాలు ఊర పిచ్చుకలు రోజు మనకు వేకువ జామున శుభోదయం చెప్పుతాయి నిజమయిన పిచ్చుకలు పేసరి ఫార్మీస్ క్రమము లో పెసరిదే కుటుంబానికి చెందిన చిన్న పక్షులు తెలుపు ఊదా రంగులో ఉండి చిన్న తోక తో పొట్టిగా వుండే బలమయిన ముక్కు కల్గి వుంటాయి ప్రతీ యేటా మార్చి 20 న ప్రపంచ ఊర పిచ్చు కల దినం గా జరుపు కుంటాము పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు పిచ్చుకల మీద అవగాహన కలిగించాలి. స్వచ్ఛంద సంస్థల సహకారంతో వర్క్షాపులు, సెమినార్ల వంటివి నిర్వహించాలి. వ్యాసరచన, వక్తృత్వం, చిత్ర లేఖనం వంటి పోటీలు నిర్వహించి బహుమతులు అందించాలి. భూమి మీద మనుషులం మాత్రమే నివసించలేము మనతో పాటు సమస్త చరాచర ప్రకృతి కూడా ఉండాలి. ఒకప్పుడు పిచ్చుకలు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదు. గ్రామీణ ప్రాంతాలలో ఏ వాడలో చూసినా, ఏ ఇంట చూసినా, గుంపులు గుంపులుగా ఊర పిచ్చుకలు దర్శనమిచ్చేవి. ఇవి చిన్న చిన్న పురుగులను, ధాన్యం గింజలను తింటూబతికేవి. మిగతా పక్షుల కంటే భిన్నంగా మన ఇంటి చూరులోనో, నెర్రెలువారిన గోడలోనో గూడు కట్టుకొని, మనతో కలిసి కుటుంబసభ్యుల వలె ఉండేవి. మనకు ఆహ్లాదాన్ని ఇస్తూనే, ప్రకృతి సమతుల్యాన్ని కాపాడుతూ సందడి చేసేవి. తమ కిలకిలరావాలతో పల్లెకు మేల్కొలిపేవి. ఎండు పుల్లలతో నిర్మించుకున్న పిచ్చుక గూళ్లు ఎంతో ముచ్చటగా కనువిందు చేసేవి. అటువంటి పిచ్చుకలు నేడు అంతరించిపోయే పరిస్థితి వచ్చింది. గతంలో రైతులు జొన్నలు, సజ్జలు, చిరు ధాన్యాలు మక్కలు రాగులలాంటి సంప్రదాయ పంటలు అధికంగా సాగు చేసేవారు. పక్షులకు దాణా విరివిగా దొరికేవి. దీంతో వాటి సంఖ్య ఎక్కువగా ఉండేది. ఇపుడు రైతులు వాణిజ్య పంటలకు మొగ్గు చూపడంతో ఆహారం దొరకక పిచ్చుకలు పట్టణాలకు వలస బాట పట్టాయి. అక్కడ నగరీకరణ లో భాగంగా చెట్లు నరకడం, ఖాళీ స్థలాలు లేకుండా ఉండటం, ఆకాశ హర్మ్యాలు నిర్మించడం, తలుపులు, కిటికీలు మూసి ఉంచడం, పక్షి నిలబడే చోటు లేకపోవడం, మన సౌలభ్యం కోసం పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం పిచ్చుకల మనుగడకు శాపంగా మారింది. సెల్ టవర్స్ తరంగాల వలన వచ్చే రేడియేషన్‌తోపాటు వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యం కారణంగా అనేక జీవరాశుల మనుగడకు ప్రమాదం ఏర్పడుతున్నది. పక్షి జాతులు క్రమంగా అంతరిస్తున్నాయి. అలాంటి జాతులలో పిచ్చుకలు కూడా ఉన్నాయి. కాంక్రీట్ జంగల్‌గా మారిన నగరంలో పిచ్చుకలు కనిపించకపోవడం పక్షి ప్రేమికులను ఆవేదనకు గురిచేస్తోంది. పంట పొలాలలో హానికర పురుగులను తిని మానవాళికి మేలు చేస్తాయని, పిచ్చుకల గురించి, అవి గుడ్లు పెట్టడం దగ్గర నుంచి, పిల్లలకు రెక్కలొచ్చి ఎగిరే వరకు జాగ్రత్తగా కాపాడటం వంటివి ఈ తరానికి ఒక కథలాగా చెప్పడం తప్ప వాటితో మనకున్న అనుబంధం, ఆ అనుభూతిని వర్ణించలేని పరిస్థితి నెలకొంది. పిచ్చుకల మనుగడకు ప్రమాదం ఏర్పడితే అది మానవ మనుగడకు ప్రమాదం భావించిన ప్రపంచ దేశాలు వాటి ఆవశ్యకతను ఇపుడిపుడే గుర్తిస్తున్నాయి. వాటి మనుగడ కొనసాగేలా, భావితరాలకు వాటి ప్రాముఖ్యత తెలిసేలా, వారిలో చైతన్యం తీసుకురావడానికి 20 మార్చి 2010 నుంచి ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహిస్తున్నాయి. పర్యావరణవేత్తలు, పక్షి ప్రియులు ఈ రోజున పిచ్చుకలపై అవగాహన కార్యక్రమాలు చేపడతారు. వాటిని రక్షించుకునే మార్గాల గురించి చర్చిస్తారు. పిచ్చుకల అన్యోన్య జీవనాన్ని గుర్తించిన మన దేశం తపాలా బిళ్లను సైతం విడుదల చేసింది. ప్రతి జీవికి ప్రకృతి సమతుల్యంలో ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. ఏ జీవజాతి జనాభా తగ్గినా ప్రకృతి పై దాని ప్రతికూల ప్రభావం కచ్చితంగా పడుతుంది. మనిషి తన స్వార్థం కోసం తోటి జీవులను పట్టించుకోకుండా ప్రవర్తిస్తే చివరకు దాని ప్రభావం మన మీద కూడా పడుతుందని గుర్తించాలి. పిచ్చుకల జాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని ప్రతి ఒక్కరు ప్రతిన బూనాలి పిచ్చుకల పరిరక్షణ కోసం ప్రతి ఇంటి ఆవరణలో పక్షి గూళ్లను తయారు చేసి వేలాడదీయాలి. కొద్ది రోజుల తరువాత అవి మెల్లమెల్లగా వాటిని ఒక నివాసంగా మార్చుకుంటాయి. గూళ్లను ఏర్పాటు చేయడమే కాకుండా, అందులో చిన్న చిప్పల వంటి వాటిలో మంచి నీరు పోసి డాబా పైన, వరండాలో ఉంచడం, చిరుధాన్యాలు, జొన్నలు, నూకలు వంటి వాటిని అక్కడక్కడ వెదజల్లడం చేయాలి. దీంతో వాటికి ఆహారం అందుతుంది. వాటి రాకను స్వాగతించిన వారమవుతాం. ఊర పిచ్చుకలను కాపాడుకుందాం కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా మార్చి 20 న ప్రపంచ ఊర పిచ్చుకల దినము సందర్భగా 9848445134

ఘనంగా శ్రీశ్రీశ్రీ గణపతి, సరస్వతి, దాస్యాంజనేయ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు

- ముఖ్య అతిథిగా హాజరైన బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

చట్టం, వనస్థలిపురం : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 3లోని శ్రీగిరి శారద కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయము వారి ఆధ్వర్యంలో శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో మొల్లూరి నవీన్ శర్మ పర్యవేక్షణలో శ్రీశ్రీశ్రీ గణపతి, సరస్వతి, దాస్యాంజనేయ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులు ఎల్ల వేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి పాడిపంటలు చక్కగా పండాలని, రైతు సోదరులు సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాయి రెడ్డి, మహేష్ గౌడ్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ గ్రామాల్లో పర్యటించిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్

చట్టం న్యూస్ శివ్వంపేట; మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్, సందర్శించి విద్యార్థులకు అందుతున్న బోధన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటించని పక్షంలో చర్యలు తప్పవని డీఈఓ స్పష్టం చేశారు. మండల పరిధిలోని చండి పాఠశాలలో ప్రార్థన సమయానికి డి ఈ వో కూడా హాజరు కావడం జరిగింది. అదేవిధంగా గోమారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, పీఎస్ ఎస్సీ కాలనీ తోపాటు చిన్న గొట్టిముక్కుల పాఠశాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ కంప్యూటర్ ఆధారిత బోధన జరుగుతుంది. పిఎస్ చెంది పిఎస్ చిన్న గొట్టిముక్కుల పాఠశాలలో ఈ కార్యక్రమం కూడా జరుగుతుందని ఉపాధ్యాయులు డిఇఓ కు తెలిపారు. ఈ ప్రోగ్రాంని డి ఈ వో పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు అందరూ విధులకు సక్రమంగా హాజరు కావాలని ఆయన సూచనప్రాయంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంట శివ్వంపేట మండల విద్యాధికారి కే బుచ్చా నాయక్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు దాసు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో బీసీలకు అన్యాయం

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ఆవేదన

చట్టం కోరుట్ల : హైదరాబాదులోని బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి కృష్ణ చింతకింది కుమారస్వామి లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రతి బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని ఐదు సంవత్సరాలలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్లు ఖర్చు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు ప్రకటించినదని, గత బడ్జెట్లో 9,000 కోట్లు మాత్రమే కేటాయించారని, ఈ బడ్జెట్లో 11,405 కోట్లు మాత్రమే కేటాయించారని రెండు సంవత్సరాల బడ్జెట్ లు కలిపితే 20 వేల కోట్ల అయిందని, రెండు సంవత్సరాలకు కలిపి 40 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా రెండు బడ్జెట్లు కలిపి కేవలం 20వేల కోట్లు మాత్రమే కేటాయించి 50% అన్యాయానికి గురి చేశారని ఆయన అన్నారు. 15% జనాభా కలిగిన ఎస్సీలకు 40,000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని, ఏడు శాతం జనాభా ఉన్న ఎస్టీలకు 17వేల కోట్లు కేటాయించడాన్ని కూడా హర్షిస్తున్నామని 56% బీసీలకు 11వేల కోట్లు మాత్రమే కేటాయించడాన్ని తీవ్రంగా అక్షేపిస్తున్నామని 48 గంట క్రితం బీసీ రిజర్వేషన్ బిల్లు కు శాసనసభలో ఆమోద ముద్ర వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 48 గంటలు గడవక ముందే బీసీలను తీవ్ర నిరాశ పరచిందని ఆయన అన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

చట్టం భూపాలపల్లి ప్రతినిధి : మండల కేంద్రంలోని వెలుగు మండల సమైక్య కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినందుకుగాను మహిళల చే పాలాభిషేకం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ హాజరయ్యారు. ఏపీఎం రవి వర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మొన్న జనగామ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా మహిళా స్వయం సహాయక సభ్యులతో చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల గురించి వారితో మాట్లాడి సంతృప్తితో ఎస్ హెచ్ జిలకు వి ఎల్ ఆర్ (వడ్డీ లేని ఋణం) క్రింద రూ.100, కోట్లను మంజూరీ చేశారు పురస్కరించుకునివెలుగు మండల సమాఖ్య సెర్ప్ ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసినారుజయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రూ. 100కోట్లుమంజూరీ కాగా మొగుళ్లపల్లి మండలానికి క్రింది విధంగా మంజూరీ కావడం జరిగింది. మండలంలో మొత్తం 657సంఘాలకు రూ.1,06,97,294=00 (అక్షరాలా ఒక కోటి ఆరు లక్షల తొంబై ఏడు వెయ్యిల రెండు వందల తొంబై నాలుగు రూపాయలు) సంఘాల ఖాతాలలో పడడం జరిగినది. మహిళా సంఘ సభ్యులకు అందించిన ముఖ్య మంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖా మంత్రి సి.ఈ.ఓ, సెర్ప్ మండల మహిళలు అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది గాజుల బాబురావు, బత్తిని శ్రీనివాస్, బత్తిని ప్రవీణ్, పసరగొండ రేవతి, వివో ఏలు శ్రీరామ్ తిరుపతి, లలిత, పావని, రమాదేవి, రమ్య, శ్రీకాంత్, బాలకృష్ణ, వివిధ గ్రామాల వివోఏలు తదితరులు పాల